ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY
పల్నాడు జిల్లా వార్తలు
3
మంగళవారం 11 జూన్ 2024



● కంపచెట్ల గ్రహణం వీడిన తరువాత ఆలిండియా సర్వీసెస్ అధికారుల భవన సముదాయం, ఎమ్మెల్యే క్వార్టర్స్



రాజధానికి.. జీవం

● యుద్ధ ప్రాతిపదికన సాగుతున్న రాజధాని పనులు ● కూటమి గెలిచిన మరుక్షణం నుంచి మొదలైన పనులు ● రోడ్లు, ప్రభుత్వ భవనాలకు వీడుతున్న గ్రహణం ● సగానికి పైగా పూర్తయిన జంగిల్ క్లియరెన్స్ పనులు ● త్వరలో ప్రారంభం కానున్న భవన సముదాయ పనులు ● కొత్త కాంతులతో కళకళ లాడుతున్న నవ్యాంధ్ర రాజధాని

ఐదేళ్లు.. రాజధాని అమరావతికి వైసీపీ ప్రభుత్వం గ్రహణం పట్టించింది. ఇప్పుడా గ్రహణం వీడింది. కూటమి గెలుపుతో అమరావతి రాజధాని ఊపిరి పీల్చుకుంది. దీంతో రాజధాని నగరాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. ఇప్పటి వరకూ రాజధాని గ్రామాలవైపు ముఖం కూడా చూపని సీఆర్డీఏ అధికారులు రాజధాని రోడ్లపై ఉరుకులు పరుగులు పెడుతూ ఆగమేఘాల మీద పనులను పరుగులు పెట్టిస్తున్నారు. కొత్త కాంతులతో నవ్యాంధ్ర రాజధాని కళకళ లాడుతోంది. ఇప్పటివరకూ కంప చెట్లతో కనుమరుగైపోయిన ఆ ప్రాంతం ఇప్పుడు కొత్త శోభ దిద్దుకుంది.

గుంటూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ప్రజా రాజధాని అమరావతికి పూర్వ వైభవం రాబోతోంది. ఐదేళ్ల క్రితం మొదలైన రాజధాని గ్రహణం ఎట్టకేలకు వీడిపోయింది. మూడు రాజధానుల పేరుతో రాజధాని రైతులకు ఐదేళ్లుగా నరకం చూపించిన అధికార వైసీపీ ఓటమిపాలవడంతోనే రైతులకు మంచిరోజులు వచ్చాయి. అయితే వారంతా కొత్త ప్రభుత్వం కొలువుదీరాక రాజధాని పనులు మొదలవుతాయని భావించారు. కానీ అడగకుండానే ఆకలి తీర్చే అమ్మలాగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయక ముందే రాజధాని నిర్మాణ పనులు ప్రారంభించారు. తనకు రాజధాని అమరావతి నిర్మాణం ఎంతటి ప్రాణప్రదమో ఆయన చెప్పకనే చెప్పారు. ఒక్క మాట కూడా మాట్లాడకుండానే పనులు ప్రారంభించి రైతుల కళ్లలో కాంతులు నింపారు. దీంతో రాజధాని నగరాల్లో ఆనందం వెల్లివిరుస్తోంది. రైతుల మొహాల్లో నవ్వులు విరబూస్తున్నాయి.

నాడు శిథిల స్వప్నంలా రాజధాని రోడ్లు

గత ఐదేళ్లుగా వైసీపీ పాలనలో రాజధానిలో చీకట్లు అలముకున్నాయి. మూడు రాజధానుల అంశాన్ని ముందుకు తెచ్చి అమరావతిని అంతం చేయాలని భావించిన ప్రభుత్వం నగర నిర్మాణాన్ని పూర్తిగా వదిలేసింది. ముళ్ల కంపలు, శిథిలమైన రోడ్లు, ఆగిపోయిన భవనాలు తప్ప మరేమీ కనిపించేవి కావు. రాజధానిలో కంపచెట్లు పెరిగిపోవడంతో చాలాచోట్ల భవనాలు, రోడ్లు కూడా కనిపించకుండా పోయాయి. రాజధానిలో పనులు ఆగిపో వడంతో ఆ వైపు చూసేవారు కూడా లేక నవనగరాలు నిర్మానుష్యంగా తయారయ్యాయి. రోడ్లు ధ్వంసమైపోయాయి. సామాగ్రి దొంగలపాలైపోయింది. కంపెనీలు వెనక్కి వెళ్లిపోయాయి. భవనాలు శిథిల శిల్పాల్లా మిగిలిపోయాయి. కానీ నాలుగు రోజులుగా పరిస్థితి పూర్తిగా మారిపోయింది. కొత్త ప్రభుత్వం అధికారికంగా ఇంకా కొలువు దీరక ముందే పనులు పరుగులు పెడుతున్నాయి. ఇప్పటి వరకూ రాజధాని గ్రామాలవైపు ముఖం కూడా చూపని సీఆర్డీఏ అధికారులు రాజధాని రోడ్లపై పరుగులు పెడుతూ ఆగమేఘాల మీద పనులను పరుగులు పెట్టిస్తున్నారు. స్వయంగా రాష్ట్ర అత్యున్నత అధికారి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మొదలు, ఏపీ సీఆర్డీఏ కమిషనర్ వరకూ అధికారులు స్వయంగా అమరావతిలో పర్యటిస్తూ పనులను ప్రత్యక్షంగా పర్య వేక్షిస్తున్నారు. దగ్గరుండి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. రాజధాని గ్రామాల్లో పనులు రాకెట్ వేగంతో ముందుకు సాగుతున్నాయి.

ప్రభుత్వ భవనాలకు రోడ్డు క్లియరెన్స్

ఐదేళ్లుగా నిర్మాణం జరగకపోవడం ప్రభుత్వ భవనాలన్నీ శిథిలాలయాలుగా మారిపోయాయి. అటువైపు వెళ్లేందుకు దారి కూడా లేకుండా కంప చెట్లు రోడ్లపై మొలిచాయి. గడిచిన రెండు రోజుల్లో అధికారులు వాటిని తొలగించారు. భవనాల చుట్టూ పెరిగిన కంప చెట్లు పూర్తిగా తొలగించడంతో ఆకాశ హర్మ్యాలు అందంగా కనిపిస్తున్నాయి. మరో రెండు మూడు రోజుల్లో అక్కడ కూడా పనులు ప్రారంభం కాబోతున్నాయని, మరో ఐదారు నెలల్లో అవి కూడా అందుబాటులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. కాగా ఐదేళ్ల క్రితం ఆగిపోయిన సీఆర్డీయే కార్యాలయం ఇప్పుడు ముగింపు దశకు చేరింది. దాదాపు రంగులు కూడా పూర్తై, మెరుగులు దిద్దేదశలో వుంది. ఇంటీరియర్ పనులు కూడా పూర్తి చేసి మరో రెండు నెలల్లో అక్కడి నుంచే కార్యకలాపాలు ప్రారంభిస్తారని తెలుస్తోంది. ఎమ్మెల్యే క్వార్టర్లు, ఆల్ ఇండియా సర్వీసెస్ అధికారుల భవనాలు దుమ్ము దులుపుకుని కనువిందు చేస్తున్నాయి.



లింగాయపాలెం రోడ్డులో విద్యుత్ లైన్ల పనులు

రేయింబవళ్లూ కొనసాగుతున్న అభివృద్ధి పనులు

రాజధానిలో ఐదేళ్లుగా ఆగిపోయిన పనులు ఒక్కసారిగా ఊపందుకున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమరావతిని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో గత నాలుగు రోజులుగా పనులు ఆగకుండా శరవేగంగా సాగుతున్నాయి. గతంలో మాదిరిగా రేయింబవళ్లూ ఆగకుండా పనులు జరిపిస్తున్నారు. 29 గ్రామాల్లో 100కు పైగా పొక్లెయినర్లతో అధికారులు జంగిల్ క్లియరెన్స్ చేపట్టారు. అవీ సరిపోకపోవడంతో మరిన్ని పొక్లెయినర్లను తెప్పించి పనులు జరిపిస్తున్నారు. మౌలిక సదుపాయాలపై దృష్టిపెట్టిన అధికారులు రోడ్లు, విద్యుత్ సదు పాయాల కల్పనపై దృష్టిసారించారు. రోడ్లను శుభ్రం చేయడానికి, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్లు, వీధిలైట్లు ఏర్పాటు చేయడానికి వందలమంది పని చేస్తున్నారు. రాజధాని రవాణాకు ఆయువుపట్టైన సీడ్ యాక్సిస్ రోడ్డుకు సొబగులు అద్దుతున్నారు. వాడకం లేక శిథిలమై, మొక్కలు మొలిచిన రోడ్లను శుభ్రం చేస్తున్నారు. డివైడర్లపై వీధి దీపాలు ఏర్పాటు చేసి నవ నగరాల్లో కాంతులీనుతున్నాయి.

శంకుస్థాపన ప్రాంతానికి మహర్దశ

ఉద్దండరాయునిపాలెంలో రాజధాని శంకుస్థాపన ప్రాంతం కళకళలాడుతోంది. ఇప్పటి వరకూ కంపచెట్లతో కనుమరుగైపోయిన ఆ ప్రాంతం ఇప్పుడు కొత్త శోభ దిద్దుకుంది. శిలాఫలకాలు, మ్యూజియం చుట్టూ వున్న కంపచెట్లను తొలగించి అందంగా తీర్చిదిద్దారు. అమ రావతిలో పనులు వేగం పుంజుకోవడంతో రాకపోక లు కూడా పెరిగాయి. ఎప్పుడూ వెలవెలబోయే సీడ్ యాక్సిస్ రోడ్డు వాహనాల రాకపోకల తో కళకళలాడుతోంది. ఈ క్రమంలో రాజధానిలో అభివృద్ధి పనులు చూసేందుకు వచ్చే పర్యాటకుల సందడి కూడా మొదలయింది.



సీడ్ యాక్సిస్ రోడ్డు డివైడర్‌పై కంపచెట్లను తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్



కంప చెట్లు తొలగించిన సెక్రటేరియట్ భవనాలకు వెళ్లే రోడ్డు



రంగులద్దుకున్న సీఆర్డీఏ ప్రధాన కార్యాలయం



జంగిల్ క్లియరెన్స్ తరువాత శంకుస్థాపన ప్రాంతం

అమరావతి.. జిగేల్

● సీడ్ యాక్సెస్ రోడ్డుకు పూర్వ వైభవం
● రాయపూడిలో 10 ఎంఎల్‌డీ వాటర్ ప్లాంట్ పనులు ప్రారంభం



రాయపూడిలోని వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ వివేక్ యాదవ్

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

అమరావతికి ఐదేళ్ల అంధకారం వీడింది. మళ్లీ విద్యుత్ కాంతులీనుతున్నాయి. వైసీపీ పాలనలో అమరావతి విధ్వంసంతో చీకట్లు కమ్ముకున్నా.. మళ్లీ టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావటంతో.. రాజధాని పునరుద్ధరణ పనులు ప్రారంభంతో తిరిగి అమరావతి ప్రకాశిస్తోంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఆర్‌డీఏ అధికారులు అమరావతిలోని రోడ్లకు విద్యుద్దీపాల పనులు చేపట్టారు. అమరావతికి ప్రధానమైన సీడ్ యాక్సెస్ రోడ్డులో పనిచేయని విద్యుద్దీపాలను రెండురోజుల పాటు శ్రమించి మరమ్మతులు చేశారు. సోమవారం రాత్రి 7 గంటల సమయంలో లైట్లను వెలిగించటంతో సీడ్ యాక్సెస్ రోడ్డు దేదీప్యమానంగా ప్రకాశిస్తోంది. విద్యుద్దీపాల వెలుగులను సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్ స్వయంగా రాయపూడి వరకు వెళ్లి పరిశీలించారు.

అమరావతిలో కోటి లీటర్ల 10 ఎంఎల్‌డీ వాటర్ ప్లాంట్ పనులు

అమరావతి రాజధానిలోని రాయపూడి గ్రామంలో నిర్మాణంలో ఉన్న 10 ఎంఎల్‌డీ వాటర్ ప్లాంట్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసేందుకు సీఆర్‌డీఏ అధికారుల సన్నద్ధమయ్యారు. సోమవారం సీఆర్‌డీఏ కమిషనర్ వివేక్ యాదవ్, ఇంజనీరింగ్ అధికారులతో కలిసి వెళ్లి 10 ఎంఎల్‌డీ వాటర్ ప్లాంట్‌ను సందర్శించారు. అమరావతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ చేపట్టిన పనుల్లో ఇది కూడా ఒకటి. పనులు అసంపూర్తిగా ఉండటంతో.. దీనిని పూర్తి చేసేందుకు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రోజుకు కోటి లీటర్ల నీటిని పంపిణీ చేసే సామర్థ్యం ఈ 10 ఎంఎల్‌డీకి ఉంటుంది.



పన్నెండున పండుగే

● సీఎం ప్రమాణ స్వీకారోత్సవం...
● జిల్లా అంతటా పండగ వాతావరణం
● ప్రభుత్వ కార్యాలయాలన్నింటికి విద్యుత్ దీపాలతో అలంకరణ
● 12న గన్నవరం వెళ్లేందుకు అన్ని చోట్ల అందుబాటులో బస్సులు
● రాయలసీమ నుంచి వచ్చే ప్రజలకు ఇక్కడ ఆతిథ్యం



గుంటూరు, జూన్10(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ నూతన ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబునాయుడు ప్రమాణ స్వీకారం చేయనున్న దృష్ట్యా జిల్లా అంతటా పండగ వాతావరణం ప్రతిబింబించేలా చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. మూడు రోజుల పాటు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రధాన వీధులను విద్యుత్ దీపాలతో అలంకరించాల్సిందిగా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డికి ఆదేశాలు అందాయి. అలానే ప్రమాణ స్వీకారాత్సవ కార్యక్రమానికి పరిమితంగా ప్రజలను అనుమతిస్తున్నందున జిల్లాలో ఎక్కడికక్కడ ఆ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు వీలుగా ఎల్ఈడీ స్క్రీన్‌లను ఏర్పాటు చేయాల్సిందిగా ఉత్తర్వులు జారీ అయ్యాయి. వీవీఐపీ, వీఐపీ పాస్‌లు పొందిన వారితో పాటు మరికొందరు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగే గన్నవరం వెళ్లేందుకు వీలుగా ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో నాలుగు ఆర్టీసీ బస్సులను అందుబాటులో ఉంచనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం మూడో ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు ఈ నెల 12వ తేదీన బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ కార్యక్రమాన్ని తొలుత అమరావతి రాజధానిలో ఏర్పాటు చేయాలని భావించారు. ఇందుకోసం రాజధానిలోని పలు ప్రాంతాలతో పాటు మంగళగిరి ఎయిమ్స్‌ని కూడా పరిశీలించారు. అయితే ఆ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు ఇతర రాష్ట్రాల సీఎంలు, కేంద్ర మంత్రులు హాజరు కాబోతున్న దృష్ట్యా భద్రతని పరిగణనలోకి తీసుకొని గన్నవరం విమానాశ్రయం సమీపంలోని ఐటీ పార్కు ప్రదేశాన్ని ఎంపిక చేశారు. అదే అమరావతి రాజధానిలో అయితే చాలా హెలి ప్యాడ్‌లు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. అలానే వర్షం కురిస్తే ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో గన్నవరం విమానాశ్రయానికి కేవలం కిలోమీటర్ దూరంలోనే ఉన్న ఐటీ పార్కు స్థలాన్ని ఖరారు చేశారు. కాగా సీఎం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి రాయలసీమ నుంచి 8 వేల మంది వరకు ప్రతినిధులు హాజరౌతారని అంచనా వేస్తున్నారు. వారికి తగిన ఆతిథ్య ఏర్పాట్లు చేయాల్సిందిగా ప్ర టభుత్వం కలెక్టర్‌ని ఆదేశించింది. దాంతో గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ, ముస్లిం షాదీఖానా, ఆచార్య నాగార్జున విశ్వ విద్యాలయంలలో అతిథిగృహాలను వారికి కేటాయిస్తారు. వారంతా 11వ తేదీన సాయంత్రమే జిల్లాకు చేరుకొంటారు. ఈ నేపథ్యంలో వారికి వేర్వేరు చోట్ల బస ఏర్పాటు చేసి రాత్రి విందు, ఉదయం అల్పాహారం సరఫరా చేస్తారు. అనంతరం గన్నవరం వెళ్లేందుకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూస్తారు. మరోవైపు ప్రభుత్వ కార్యాలయాలకు కొన్ని చోట్ల రంగులు వేస్తున్నారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించి పండగ వాతావరణాన్ని ప్రతిబింబిస్తున్నారు. ముఖ్య కూడళ్లలో ఎల్ఈడీ స్క్రీన్‌లు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.



గుంటూరు డీఈఓ కార్యాలయానికి విద్యుత్ దీపాలంకరణ

బాపట్లలో జిల్లాలో..

బాపట్ల: చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో బాపట్ల పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. మున్సిపల్ కమీషనర్ బి.శ్రీకాంత్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలంయంతోపాటు 20 వార్డు సచివాలయాల భవన సముదాయాలకు విద్యుత్ దీపాలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. మూడురోజులపాటు విద్యుత్ వెలుగులలో ప్రభుత్వ కార్యాలయాలు ఉంటాయని అధికారులు తెలియజేశారు.



పెమ్మసాని చంద్రశేఖర్‌కి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ

గుంటూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): కేంద్ర సహాయ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖని ప్రధాని మోదీ కేటాయించారు. సోమవారం మంత్రులకు శాఖల కేటాయింపు ప్రక్రియ పూర్తి కాగా ప్రాధాన్యం కలిగిన శాఖని పెమ్మసానికి కేటాయించడంపై ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా హర్షం వ్యక్తమౌతోంది. ఆయన సహకారంతో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలు సమూలంగా అభివృద్ధి చెందుతాయని ఆశిస్తున్నారు. ముఖ్యంగా రోడ్లు, డ్రెయిన్ లు, వంతెనలతో పాటు ఇతర మౌలిక సదుపాయాలకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. సుదీర్ఘకాలం తర్వాత కేంద్ర మంత్రివర్గంలో గుంటూరు జిల్లాకు ప్రాతి నిధ్యం లభించింది. కాగా గుంటూరు ఎంపీ డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కి ఏ శాఖని కేటాయిస్తారోనన్న చర్చ సోమవారం ఉదయం నుంచి జిల్లావ్యాప్తంగా జరిగింది. కాసేపు వైద్య ఆరోగ్యశాఖ సహాయ మంత్రి ఇస్తారని పార్టీ నాయ కులు, కార్యకర్తలు చర్చించుకొన్నారు. మరికొందరు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖలో సహాయ మంత్రి ఇస్తారని, తద్వారా అమరావతి రాజధానితో పాటు పట్టణప్రాంతాలకు మేలు జరుగుతుందని భావించారు. అయితే సాయంత్రం ప్రధానమంత్రి కార్యాలయం విడుదల చేసిన ఉత్తర్వుల్లో పెమ్మసానికి గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ల శాఖ కేటాయించారు. ఈ శాఖ కూడా ప్రాధాన్యమైన వాటిల్లో ఒకటని భావిస్తున్నారు. ఉపాధి హామీ కార్యక్రమం ద్వారా పెద్దమొత్తంలో నిధులు మంజూరు చేయించి ఒకవైపు కూలీలకు పనులు, మరోవైపు అభి వృద్ధి పనులు చేయించే అవకాశం ఉంటుంది.

కమ్యూనికేషన్ల శాఖ కూడా ప్రాధాన్యం కలిగినదేనన్న అభిప్రాయం వ్యక్తమౌతున్నది. నేడు ప్రపంచం అంతా ఆర్టీఫీషియల్ ఇంటెలిజెన్స్, ఐటీ తదితర రంగాలు రాజ్యమేలుతున్నాయి. ఈ నేపథ్యంలో కమ్యూనికేషన్ల శాఖ కీలకమైనది. సాంకేతిక విప్లవాన్ని జిల్లాలోని యువత అందిపుచ్చుకొనే అవకాశాలను కల్పించే కార్యక్రమాలను అమలు చేయవచ్చు. ఈ రెండు శాఖలే కాకుండా కేంద్ర సహాయ మంత్రి హోదాలో ఇతర శాఖల మంత్రులను మెప్పించి, ఒప్పించి నిధులు మంజూరు చేయించే అవకాశం పెమ్మసానికి దక్కింది. ఈ అవకాశాన్ని ఆయన చక్కగా సద్వినియోగం చేసుకొని జిల్లా అభివృద్ధికి బాటలు వేస్తారని అంతా ఆశిస్తున్నారు.

భూములు..కబ్జా

● డీకే భూములను వదలని ఆక్రమణదారులు ● నిషేదిత జాబితాలో ఉన్నా రిజిస్ట్రేషన్లు ● వందల ఎకరాలు విక్రయించి రూ.కోట్లు దండుకున్న వైసీపీ నాయకులు

ఈపూరు, జూన్10: ప్రభుత్వ, పేదల భూములను కబ్జా చేసి వాటిని విక్రయించి వైసీపీ నాయకులు రూ.కోట్లు దండుకున్నారు. ప్రభుత్వం పేదలకు పంపిణీ చేసిన భూములు, అసైన్డ్, డీకే భూములను కబ్జా చేసి వాటిని రిజిస్ట్రేషన్ చేయించుకొని విక్రయించారు. కబ్జాదారులుకు అధికారులు సహకరించడంవలన వారి పని మరీ సులభమైంది. పల్నాడు జిల్లా ఈపూరు మండలంలో కొండ్రముట్ల, దాసుళ్ళపల్లి, కొచ్చెర్ల రెవెన్యూ పరిధిలో వందల ఎకరాలు వైసీపీ నాయకులు ఆక్ర మించారు. దాసుళ్ళపల్లి రెవెన్యూలో 731 ఎకరాలు జిరాయితీ [illegible] ఉండగా అందులో అసైన్డ్ భూములు 427 ఎకరాలు, ప్రభుత్వ భూములు (రహదారులు, కుంటలు, వాగులు, గుట్టలు తదితర) 264 ఎకరాలు, పట్టా భూములు 41 ఎకరాలు ఉన్నాయి. రెవెన్యూ పరిధిలో ప్రభుత్వ భూములు ఎక్కువగా ఉండడం వలన గ్రామంలో అధికశాతం మంది పేదలకు సుమారు రెండున్నర శతాబ్దాల కితం ప్రభుత్వ భూములను డీకే పట్టాలను పంపిణీ చేశారు. అందుకోసం గ్రామంలో దాసుళ్ళపల్లి జాయింట్ ఫార్మింగ్ సొసైటీ లిమిటెడ్ సొసైటీ ఏర్పాటు చేశారు. భూములను పంపిణీ చేసినప్పటికి అభివృద్ధి చేయకపోవడంతో ఆ భూముల్లో కంప చెట్లు అల్లుకు పోయాయి. లబ్ధిదారులు గ్రామం విడిచి బతుకుతెరువు కోసం వెళ్ళిపోయారు. ఇదే అదునుగా బావించిన మండల వైసీపీ నాయకులు వందల ఎకరాలను ఆక్రమించారు. కంపచెట్లను తొలగించి లక్షల రూపాయలకు విక్రయించారు. నిషేదిత భూములను సైతం రిజిస్ట్రేషన్లు చేయించారు. అందుకు రెవెన్యూ అధికారులు ఆ వైసీపీ నాయకుడికి పూర్తి సహకారం అందించారు. ప్రభుత్వం ఇచ్చిన భూములు ఆక్రమణకు గురైనట్లు తెలుసుకున్న లబ్ధిదారులు రెవిన్యూ అధికారులను కలిసి మొరపెట్టుకున్నప్పటి ఫలితం లేకుండా పోయింది. కొండ్రముట్ల రెవెన్యూ పరిధిలోని రామచంద్రయ్య క్వారీ స్థలాన్ని పేదలకు పంపిణీ చేశారు. అయితే వైసీపీ నాయకులు ఎక్స్‌కవేటర్ సాయంతో సుమారు 50 ఎకరాలు ఆక్రమించారు. కొచ్చెర్లలో ప్రభుత్వ భూములను వైసీపీ నాయకుడు ముందుగా బంధువుల పేరుతో పట్టాదారు పాసుపుస్తకాలు తెప్పించాడు. అనంతరం వాటిని బ్యాంకులలో పెట్టి వ్యవసాయ రుణాలు తీసుకున్నాడు. ఆ భూములను కూడా అమ్మకానికి పెట్టినట్లు సమాచారం. వినుకొండకు చెందిన ఒక వైద్యుడికి కొచ్చెర్లలో పొలం ఉంది. ఆ వైద్యుడు టీడీపీకి చెందిన వాడని అప్పట్లో అతనిని బెదిరించి రెవెన్యూ అధికారులను ప్రలోభ పెట్టి సుమారు పది ఎకరాల వరకు ఆక్రమించారు.



ప్రభుత్వ భూములను చదును చేస్తున్న ఎక్స్‌కవేటర్

రేపల్లె డెల్టా ఎక్స్‌ప్రెస్‌కు టూటైర్ ఏసీ బోగీ



రేపల్లె, జూన్ 10: తీరప్రాంత ప్రయాణికులకు రైల్వే అధికారులు డెల్టా ఎక్స్‌ప్రెస్‌కు టూటైర్ ఏసీ బోగీని అందు బాటులోకి తీసుకురావటం జరిగిందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ బోగిలో రేపల్లె కోటాలో 58 బెర్త్‌లు ఉండగా, ఒక్కో బెర్త్ ధర రూ.865గా రైల్వేశాఖ నిర్ణయించింది. ఈ డెల్టా ఎక్స్‌ప్రెస్‌కు గతంలో థర్డ్ ఏసీ బోగి ఉండగా, అదనంగా టూటైర్ ఏసీ బోగిని ఏర్పాటు చేశారు.

సివిల్స్ ప్రిలిమ్స్

దిక్సూచి DIKSUCHI

GS Mock Questions

1. Consider the following statements about Madurai, the capital city of the Pandya kingdom:
1. It has been described in Maduraikkanchi as a large grand city, enclosed by walls on three sides and the cauvery river on the fourth side.
2. The Arthasastra mentions it as a centre of fine cotton textiles.
3. Other literary sources describe it as a major craft centre.
Which of the statements given above is correct?
a. 1 only b. 2 and 3 only c. 1 and 2 only d. 1, 2 and 3

2. Consider the following statements about the Jorwe culture of the Deccan:
1. It covers practically the whole of modern Maharashtra except the coastal Konkan district.
2. The Pravara-Godavari valleys seem to have been the nuclear zone.
3. The large sited if this culture yields evidence of shifting agriculture.
Which of the statements given above is correct?
a. 1 only b. 1 and 2 only c. 2 and 3 only d. 1, 2 and 3



3. Man Kautuhal, a work on music, was prepared under the aegis of
a. Raja Man Singh of Gwalior b. Tansen
c. Meerabai d. Amir Khusrau

4. Which one of the following was not a part of the action programme of the Non - cooperation Movement?
a. The congress organization was to the reach down the village and the Mohalla level.
b. Boycott of government affiliated schools and colleges.
c.Taking control of the law and order machinery of the state by the Congress working committee.
d. Surrender of titles and honors given by the government

5. In the context of the Geological Survey of India (GSI) discovering vanadium reserves in India, consider the following statements:
1. Vanadium is an abundant element in the earth's crust.
2. Vanadium is listed as one of the 30 critical minerals.
3. Titanomagnetite is the ore of vanadium.
4. India has the highest reserves of vanadium, while Brazil is the world's largest exporter of vanadium.
How many of the statements given above is correct?
a. Only One b. Only two c. Only three d. All four

6. With reference to the Bochasanwasi Akshar Purushottam Swaminarayan Sanstha Mandir, recently inaugurated at Abhu Dhabi, consider the following statements:
1. It is built in the traditional Vesara style of architecture.
2. Temple is surrounded by 'Dome of Harmony' and 'Dome of Peace.
3. The temple has been built using cement.
4. The temple houses seven shrines.
Which of the statements given above are correct
a) 1 and 3 only b) 1, 2 and 3 only
c) 2 and 3 only d) 2 and 4 only

7. With reference to the Bharat Ratna award, consider the following statements:
1. It is India's highest literary award.
2. The announcement of award recipients usually occurs annually on India's Independence Day.
3. The recommendations for Bharat Ratna are made by the Prime Minister to the President.
How many of the statements given above are correct?
a) Only one b) Only two c) All three d) None

8. With reference to Subika painting, consider the following statements:
1. It is a style of painting which is linked to the Meitei community's cultural history.
2. These paintings traditionally use handmade paper created from the bark of specific trees. Which of the statement(s) given above is/are correct?
a) 1 only b) 2 only c) Both 1 and 2 d) Neither 1 nor 2

9. Which of the following cities was recently added to UNESCO's Creative Cities Network (UCCN)?
a) Gwalior b) Junagadh c) Chittor d) Rishikesh

10. Match List 1 and List 2 and select the correct answer using the code given below the lists:

List 1 (Political idea)	List 2 (Thinker)
A. Human beings, unlike All other objects, posses Dignity	1. Aung San Suu Kyi
B. It is Swaraj when we learn To rule ourselves	2. Subhas Chandra Bose
C. Freedom implies not only emancipation from political bondage but also, equal distribution of wealth	3. Immanuel Kant
D. For me real freedom is freedom from fear	4. Mahatma Gandhi

Code:

	A	B	C	D
a)	3	2	4	1
b)	1	4	2	3
c)	3	4	2	1
d)	1	2	4	3

11. Renowed classical singer Prabha Atre, who passed away recently,was an expotent of which of the following gharanas?
a. Kirana Gharana b. Patiala Gharana
c. Gwalior Gharana d. Agra Gharana

12. At which of the following places was diamond mining carried put during the Delhi Sultanate period?
a) Awadh b) Khambat c) Panna d) Laknauthi

13. Consider the following the pairs:

S.no.	Author	Contribution
1.	Dandin	Nitisara
2.	Kamandaka	Dashakumara charitha
3.	Vishakadatta	Mudrarakshasa
4.	Patanjali	Mahabhashya

How many of the following pairs is /are correctly matched?
a. Only one b. Only two c. Only three d. All four

14. Consider the following the pairs:

S.No.	Location	Leader
1.	Malabar	C.Rajagopalachari
2.	Orissa	Bonsa Majhi
3.	Dharsana	Imam Sahib

How many of the following pairs is /are correctly matched?
a. Only one b. Only two c. Only three d. All four

15. With reference to the colonial history of India, consider the following statements:
1. The Frazer Commission on Police Reforms was established during the Viceroyalty of Lord Curzon.
2. Lord Curzon appointed the MacDonnell Commission to enquire into the results of famine operations.
3. The 'Kitchener Controversy', during the Viceroyalty of Lord Curzon, was related to the military reforms.
How many of the above statements is/are incorrect?
a. Only one b. Only two c. All three d.None

16. With reference to the Silkyara Bend -Barkot Tunnel, consider the following statements:
1. The silkyara Bend -Barkot Tunnel is being implemented through National Highways and Infrastructure Development Corporation Ltd. (NHIDCL).
2. Is falls along the National Highway (NH)-205.
3. It is a part of the 'Chardham Mahamarg Pariyojana'.
How many of the above statements is/are correct?
a. Only one b. Only two c.All three d. None

17. With reference to Lake Victoria, consider the following statements:
1. The lake 's area is divided among Tanzania, Uganda and Kenya, and Uganda occupies the maximum area of the lake.
2. The Equator passes through Lake Victoria.
3. The Kagera river drains into Lake Victoria.
How many of the above statements is /are correct?
a. Only one b. Only two c. All three d. None

ANSWERS

1. b 2. c 3. a 4. c 5. b 6. d 7. a 8. c 9. a 10. c 11. a 12. c 13. b 14. a 15. d 16. a 17. b

Prepared by : CSB Academy, Hyderabad

మరి కొన్ని ప్రశ్నలు 'దిక్సూచి' వెబ్ పేజీలో.. సమాచారం కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/kgTTMK5లో చదవండి.



బ్లాక్ బస్టర్ కాంబినేషన్.. మరోసారి!

నందమూరి బాలకృష్ణ, దర్శకుడు బోయపాటి శ్రీనివాస్.. ఈ కాంబినేషన్‌కు తెలుగు చిత్ర పరిశ్రమలో ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. వీరిద్దరూ కలసి చేసిన 'సింహా', 'లెజెండ్', 'అఖండ' చిత్రాలు బ్లాక్ బస్టర్ హిట్ అయి, అత్యధిక వసూళ్లు సాధించి, సెన్సేషన్ క్రియేట్ చేశాయి. వీరిద్దరి కలయికలో మరో సినిమా ఎప్పుడా అని ఎదురు చూసేలా చేశాయి. ఆ ఎదురు చూపులకు తెర దించుతూ ఈ సినిమా వివరాలను బాలకృష్ణ పుట్టిన రోజు సందర్భంగా సోమవారం ప్రకటించారు. 'లెజెండ్' చిత్రాన్ని నిర్మించిన రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట ఈ భారీ సినిమాను నిర్మించనున్నారు. బాలకృష్ణ చిన్న కుమార్తె తేజస్విని ఈ చిత్రానికి సమర్పకురాలు. ఈ సందర్భంగా విడుదల చేసిన పోస్టర్ డివోషనల్ టచ్‌తో ఉంది. ఎర్రటి సూర్యుడు, పడుతున్న తోక చుక్కలు చూస్తుంటే బాలకృష్ణతో బోయపాటి మరో పవర్‌ఫుల్ సినిమా తీయబోతున్నారని అర్థమవుతుంది. అంతే కాదు బాలకృష్ణ కెరీర్‌లోనే అత్యంత భారీ బడ్జెట్ సినిమా ఇదే. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని నిర్మాతలు చెప్పారు.



మరో పవర్‌ఫుల్ పాత్రలో బాలయ్య

నందమూరి బాలకృష్ణ సినిమా అంటేనే తెలుగు నాట ఉండే సందడే వేరు. ఇప్పుడు ఆయనతో చేతులు కలిపారు దర్శకుడు బాబీ కొల్లి. మాస్‌ని మెప్పించే కథాంశంతో ఆయన రూపొందిస్తున్న చిత్రం గ్లింప్స్‌ను బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ పాత్ర పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని గ్లింప్స్‌ను చూస్తే అర్థమవుతుంది. 'జాలి, దయ, కరుణ లాంటి పదాలకు అర్థం తెలియని అసురుడు' అంటూ ఓ పవర్‌ఫుల్ డైలాగ్‌తో బాలకృష్ణ పాత్రను పరిచయం చేశారు. స్టైలిష్‌గా ఉంటూ అసలు సిసలు వయలెన్స్ చూపించే పాత్రలో బాలకృష్ణ కనిపించనున్నారు. తెలుగులో విజయవంతమైన చిత్రాలు నిర్మించే సంస్థల్లో ఒకటైన సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని భారీ స్థాయిలో నిర్మిస్తోంది. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్న ఈ చిత్రంలో బాలీవుడ్ నటుడు బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నారు. థమన్ సంగీతం, విజయ్ కార్తిక్ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.

విజయ్ సేతుపతి నట విశ్వరూపం చూస్తారు



తమిళ నటుడు విజయ్ సేతుపతి నటించిన 50వ చిత్రం 'మహరాజా'. అనురాగ్ కశ్యప్, మమతా మోహన్‌దాస్, అభిరామి కీలక పాత్రలు పోషించారు. నిథిలన్ స్వామినాథన్ దర్శకత్వంలో సుధన్ సుందరమ్, జగదీశ్ పళనిసామి నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 14న విడుదలవుతోంది. సోమవారం ఈ సినిమా ప్రీ రిలీజ్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ "ఈ సినిమా విజయంపై అంతా నమ్మకంగా ఉన్నాం. తెలుగు ప్రేక్షకులందరికీ ఈ సినిమా నచ్చుతుంది" అని చెప్పారు. "మాస్, క్లాస్ ప్రేక్షకుల్ని అలరించే ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'మహరాజా'. విజయ్ సేతుపతి నటవిశ్వరూపం ఇందులో చూస్తారు" అని నిర్మాత ఎన్వీ ప్రసాద్ అన్నారు. ఈ చిత్రానికి ఎడిటర్: ఫిలోమిన్ రాజ్, డీఓపీ: దినేశ్ పురుషోత్తమన్, సంగీతం: బి.అజనీశ్ లోక్‌నాథ్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎ.కుమార్.

విడుదలకు సిద్ధమైన రాజావారు



జూనియర్ ఎన్టీఆర్ బావమరిది నార్నే నితిన్, సంపద హీరోహీరోయిన్లుగా నటించిన చిత్రం 'శ్రీశ్రీశ్రీ రాజావారు' చిత్రం సెన్సార్ పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధమైంది. సతీశ్ వేగేశ్న దర్శకత్వంలో చింతపల్లి రామారావు ఈ సినిమాను నిర్మించారు. ఆయన మాట్లాడుతూ 'అన్ని కమర్షియల్ అంశాలు కలిగిన సినిమా ఇది. దర్శకుడు సతీశ్ చిత్రాన్ని చక్కగా తీర్చిదిద్దారు. ప్రతి ఒక్కరినీ ఎంటర్‌టైన్ చేసే సినిమా ఇది. చిత్రం బాగుందని సెన్సార్ సభ్యులు ప్రశంసించారు. త్వరలో విడుదల చేస్తాం' అని చెప్పారు. రావు రమేశ్, నరేశ్, రఘు కుంచె, ప్రవీణ్, రచ్చ రవి తదితరులు నటించిన ఈ చిత్రానికి పాటలు: ప్రియమణి, సంగీతం: కైలాష్ మీనన్, ఫొటోగ్రఫీ: దాము నర్రావుల, సమర్పణ: రంగాపురం రాఘవేంద్ర.

అద్భుతమైన కల 'కల్కి'



అందరూ ఎప్పుడెప్పుడా అని ఆసక్తిగా ఎదురుచూస్తున్న సినిమా 'కల్కి 2898 ఏ.డీ'. ప్రభాస్ నటించిన ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌కు నాగ్‌అశ్విన్ దర్శకత్వం వహించగా, అశ్వనీదత్ నిర్మించారు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి, దీపికా పదుకొనే, దిశా పటానీ కీలక పాత్రలు పోషించారు. ఈ నెల 27న సినిమాను ఐదు భారతీయ భాషలతో పాటు ప్రపంచవ్యాప్తంగా మరిన్ని భాషల్లో విడుదల చేయనున్నారు. సోమవారం ఈ సినిమా ట్రైలర్‌ను విడుదల చేశారు. అత్యద్భుత సాంకేతిక విలువలతో విజువల్ వండర్‌లా ఉన్న ఈ ట్రైలర్‌లోని వీఎఫ్ఎక్స్ షాట్స్, డైలాగ్స్, నటీనటుల పర్ఫామెన్స్, నేపథ్య సంగీతం మరో స్థాయిలో ఉన్నాయి. ట్రైలర్ విడుదల చేసిన అనంతరం దర్శకుడు నాగ్‌అశ్విన్ మాట్లాడుతూ "ఒక దర్శకుడిగా నాకు ఇండియన్ మైథాలజీ, సైన్స్ ఫిక్షన్ అంటే చాలా ఇష్టం. ఈ సినిమాలో ఆ రెండింటినీ మిక్స్ చేశాను. ఈ ప్రయోగం థియేటర్లలో సినిమాను చూసే ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది. ఈ సినిమా ఒక అద్భుతమైన కలలాంటిది. ఆ కలను తెరపైకి తెచ్చేందుకు చాలా సమయం పట్టింది. ఈ ప్రయాణంలో చిత్ర బృందం పడిన శ్రమ అంతా ఇంతా కాదు. టీమ్ అంతా ప్రాణం పెట్టి పనిచేయడంతోనే ఈ సినిమా అవుట్‌పుట్ అనుకున్న దానికంటే పది రెట్లు బాగా వచ్చింది" అని అన్నారు.



ఇది నా అదృష్టం

'సీతయ్య', 'లాహిరి లాహిరి లాహిరిలో', 'దేవదాసు' వంటి బ్లాక్‌బస్టర్స్‌కు దర్శకత్వం వహించిన డైరెక్టర్ వై.వీ.ఎస్. చౌదరి. దాదాపు 9 ఏళ్ల గ్యాప్ తర్వాత ఆయన ఓ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. వై.వీ.ఎస్.చౌదరి సతీమణి యలమంచలి గీత ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సోమవారం నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు సందర్భంగా ఈ సినిమాను ఆయన ప్రకటించారు. ఇంకా టైటిల్ ఖరారు కాని ఈ చిత్రంతో నందమూరి జానకిరామ్ తనయుడు నందమూరి తారకరామారావు కథానాయకుడిగా పరిచయమౌతున్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వై.వీ.ఎస్.చౌదరి మాట్లాడుతూ "మంచి కథతో మీ ముందుకు వస్తున్నాను. నందమూరి వంశం నుంచి నాలుగో తరానికి చెందిన నటుడ్ని పరిచయం చేస్తున్నందుకు ఆనందంగా ఉంది. నిజానికి ఇది నా అదృష్టంగా భావిస్తున్నాను. నా ప్రతీ సినిమాలాగే ఇందులోనూ సంగీతానికి, సాహిత్యానికి పెద్దపీట ఉంటుంది. త్వరలోనే ఈ సినిమాలోని హీరోని, హీరోయిన్‌ను, మిగతా చిత్ర బృందాన్ని పరిచయం చేస్తాను" అని చెప్పారు. ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: రమేశ్ అత్తిలి.

'చిత్రజ్యోతి'లో మరిన్ని ఆసక్తికర కథనాల కోసం ఈ క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి. లేదా ఈ కింది యూఆర్ఎల్ https://ejyothy.com/Q2Rov6p లో చదవండి.

అంబటి ఫొటోకు చీర సారె



అంబటి ఫొటోకు చీరె, సారె ఇస్తున్న తెలుగు విద్యార్థి నేతలు

గుంటూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మాజీమంత్రి అంబటి రాంబాబు తన వయసుకు తగ్గట్టు హుందాగా మాట్లాడాలని తెలుగు విద్యార్థి జిల్లా అధ్యక్షుడు మన్నవ వంశీకృష్ణ హెచ్చరించారు. గుంటూరులోని అంబటి ఇంటికి వెళ్లి ఆయనకు చీరె, జాకెట్టు, గాజులు, మల్లెపూలు ఇచ్చి చంద్రబాబు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి రావాలని ఆహ్వానించేందుకు తెలుగు విద్యార్థులు ప్రయత్నించారు. ఆయన బయటికి రాకపోవడంతో ఆయన ఇంటి వద్ద కుర్చీలో అంబటి ఫొటో ఉంచి, ఆ ఫొటోకు చీరె, సారె అందజేసి తమ నిరసన వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా వంశీ మాట్లాడుతూ పులిచింతల ప్రాజెక్టు పనుల అభివృద్ధి చేయాల్సింది పోయి ఐదేళ్లుగా ఎంజాయ్ చేయడమే అంబటికి సరిపోయిందని విమర్శించారు. ఇంకోసారి చంద్రబాబు, లోకేశ్ గురించి మాట్లాడితే తాము చేయాల్సిందేదో తామే చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాయపాటి అమృతరావు, శంకర్, ధర్మతేజ, నరేంద్ర, ప్రశాంత్ గౌడ్, హరీశ్, సాయి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరు ఎంఈవో శోభచంద్ సస్పెన్షన్

గుంటూరు(విద్య), జూన్ 10: బాధ్యతాయుతమైన వృత్తిలో ఉంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన ఎంఈవోను సస్పెండ్ చేస్తూ ఆర్జేడీ బి.లింగేశ్వరరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. పొన్నూరు ఎంఈవోగా పనిచేస్తున్న రుద్రపాటి శోభచంద్ వైఎస్ జగన్ ఫాలోయర్స్ వాట్సప్ గ్రూపులో సభ్యుడిగా ఉన్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలు ట్యాంపరింగ్ జరిగాయని చంద్రబాబు ఒప్పుకున్నట్లు ఓ తప్పుడు వీడియోను పోస్టు చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా ఎమ్మెల్యేగా గెలిచిన ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో ఎంఈవోపై విచారణ చేసి సస్పెండ్ చేస్తూ సోమవారం ఆర్జేడీ ఉత్తర్వులు జారీ చేశారు.

మిర్చియార్డులో వాణిజ్యం పునఃప్రారంభం

- నెల రోజుల సెలవుల అనంతరం తెరుచుకొన్న గేట్లు
- తొలిరోజున కర్ణాటక నుంచి పలువురు రైతులు రాక
- అంతంత మాత్రంగానే లభించిన ధర

గుంటూరు, జూన్ 10 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డు(గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ)లో వాణిజ్యం పునఃప్రారంభమైంది. నెల పాటు వేసవి సెలవుల అనంతరం యార్డుకు రైతులు, కమీషన్ ఏజంట్‌లు, ఎగుమతిదారులు, హమాలీల రాకతో సోమవారం కళకళలాడింది. తొలి రోజున 22 వేలకు పైగా మిర్చి టిక్కీలను రైతులు యార్డుకు తీసుకొచ్చారు. ఇందులో ఏసీ, నాన్ ఏసీ వెరైటీలు రెండూ ఉన్నాయి. ఎక్కువగా కర్ణాటక ప్రాంతం నుంచి రైతులు వచ్చారని యార్డు అధికారవర్గాలు తెలిపాయి. ఎగుమతులకు ఇంకా డిమాండ్ లేకపోవడంతో ఎక్స్‌పోర్టర్లు మిరపకాయలను కొనుగోలు చేసే విషయంలో ఆచితూచిగా అడుగులు వేస్తున్నారు. ఈ కారణంగా రైతులకు అంతంత మాత్రంగానే ధర లభించింది.

రోహిణీకార్తె వెళ్లిపోయి వాతావరణం కాస్తంత చల్లబడటంతో ముందుగానే ప్రకటించిన విధంగా సోమవారం మిర్చియార్డులో లావాదేవీలను అనుమతించారు. తొలి రోజున 22,442 మిర్చి టిక్కీలను రైతులు విక్రయానికి తీసుకురాగా వాటిల్లో 14,739 అమ్మకం జరిగాయి. 7,703 టిక్కీలు యార్డులోనే నిల్వవుండిపోయాయి. నాన్‌ఏసీ వెరైటీలైన 334, నెంబరు. 5,273, 341లకు క్వింటాల్ రూ.7,500 నుంచి రూ.18వేల మధ్యన ధర లభించింది. ఏసీ వెరైటీలకు రూ.12వేల నుంచి రూ.19వేల వరకు ధర లభించింది. తాలుకాయలు రూ. 10 వేల లోపే ఉన్నాయి.



సంవత్సరానికి సరిపడా మిర్చి నిల్వలు శీతలగిడ్డంగుల్లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ధర ఇప్పట్లో పెరిగే అవకాశం లేదని యార్డువర్గాలు చెబుతున్నాయి. ఇక్కడే కాకుండా ఇతర జిల్లాలు, రాష్ట్రాల్లోనూ మిర్చి నిల్వలు పేరుకుపోయి ఉన్నట్లు సమాచారం అందింది. మరోవైపు విదేశాలకు ఎగుమతుల ఆర్డర్స్ ఇంకా రావడం లేదు. ఈ నేపథ్యంలో మర్చి ధర భవితవ్యం ఎక్స్‌పోర్టర్ల పైనే ఆధారపడి ఉన్నది. మరికొన్ని రోజుల్లో ఎగుమతులు ప్రారంభమై ధర పెరుగుతుందన్న ఆశాభావంతో రైతులు ఉన్నారు.

యరపతినేనిని కలిసిన జడ్పీ చైర్‌పర్సన్



పుష్పగుచ్ఛంతో గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును అభినందిస్తున్న జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు

గుంటూరు సిటీ, జూన్ 10: ఉమ్మడి గుంటూరు జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెని క్రిస్టీనా దంపతులు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును సోమవారం కలిశారు. సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలుపొందిన యరపతినేనికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉమ్మడి జిల్లాలో టీడీపీ సీనియర్ నేతగా ఉన్న యరపతినేనితో జడ్పీ చైర్‌పర్సన్ దంపతులు కొద్ది నిముషాలు ప్రస్తుత జిల్లా పరిషత్ వ్యహారాలపై చర్చించినట్లు తెలిసింది. కత్తెర హెని క్రిస్టీనాకు ఇబ్బంది ఏమి లేదు నేను అండగా ఉంటానని యరపతినేని హామీ ఇచ్చినట్లు సమాచారం. మొత్తంమీద జడ్పీ పీఠం కాపాడుకునేందుకు చైర్‌పర్సన్ దంపతులు ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు.

జగన్ ముఠా మింగిన ప్రతి పైసా కక్కిస్తాం

- వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు

వినుకొండ, జూన్10: గత ఐదేళ్ళుగా అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డు, అదుపు లేకుండా జగన్ ముఠా మింగిన ప్రతీ పైసాను కక్కించి తీరుతామని టీడీపీ సీనియర్ నాయకులు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. తాడేపల్లి ప్యాలెస్, చుట్టుపక్కల ప్రాంతాల్లోనే వైసీపీ దొంగలు స్థావరాలను ఏర్పాటు చేసుకొన్నారని, పోలీసులు నిశితంగా నిఘాపెట్టి వారిని పారిపోకుండా చూడాలన్నారు. ఇసుక, మద్యం సహా వైసీపీ ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రతి అవినీతి, అక్రమాలపై సరైన రీతిలో విచారణ జరిపించాలని చంద్రబాబుకు ఆయన విజ్ఞప్తి చేశారు. జ్యుడీషియల్ కమీషన్‌లు, ప్రత్యేక దర్యాప్తు బృందాలను ఏర్పాటు చేసి తప్పు చేసినవారిని బోనులో నిలబెట్టాలని కోరారు. మరీ ముఖ్యంగా సమాచార, పౌర సంబంధాల కమీషనర్‌గా పనిచేసిన విజయ్‌కుమార్‌రెడ్డిని అడ్డం పెట్టుకొని జగన్‌రెడ్డి తన సొంత పత్రికకు వందల కోట్లు ప్రకటనలు, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ కార్పొరేషన్ ద్వారా ఐ-ప్యాక్, అనుకూల మీడియా సంస్థలు, అనుకూల వ్యక్తులకు మళ్లించిన వందల కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జీవీ కోరారు.

నాటక రంగ అభివృద్ధికి సహకారం

- ఎమ్మెల్యే ధూళిపాళ్ళ



క్షేత్రం సాంఘిక నాటికలోని సన్నివేశం

పొన్నూరుటౌన్, జూన్10: ప్రాచీన కళలైన నాటక రంగ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానన్ని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ అన్నారు. డాక్టర్ టీబీకేవీ ప్రసాదరావు కళా ప్రాంగణంలో సోమవారం 23వ ఉభయ తెలుగు రాష్ట్రాల స్థాయి ఆహ్వాన నాటిక పోటీలు ముగిశాయి. చివరి రోజు ఆయేష పిరదౌసి ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యం ఆకట్టుకుంది. సాత్విక, సూర్య ప్రకాశ్ అనే చిన్నారులు ఆదిత్య హృదయం శ్లోకాలాపన ఆకట్టుకుంది. గుంటూరుకు చెందిన కరణం సురేష్ మెమోరియల్ థియేటర్స్ ఆధ్వర్యంలో బొమ్మిడి రామ కృష్ణ రచన దర్శకత్వంలో నాలోన నువ్వే నాటికను ప్రదర్శించారు. అనంతరం అరాధన ఆర్ట్స్ అకాడమి గుంటూరు ఆధ్వర్యంలో క్షేత్రం నాటికను ప్రదర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ పొన్నూరు కళాపరిషత్ ఏటా నాటిక పోటీలు నిర్వహించటం అభినందనీయం అన్నారు. అంతరించి పోతున్న నాటక రంగాని సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఆకుల సాంబశివరావు, సూరినేని ఆంజనేయులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కాసేపట్లో నిశ్చితార్థం.. అంతలోనే రోడ్డు ప్రమాదం

- పెళ్లికుమారుడి సహా మరో ఐదుగురికి తీవ్రగాయాలు

దాచేపల్లి, జూన్10: కుటుంబసభ్యులు, బంధువులతో కలిసి నిశ్చయ తాంబూలాలకు వెళ్తుండగా ముందుగా పోతున్న ద్విచక్ర వాహనాన్ని తప్పించబోయి రోడ్డు పక్కనే వున్న చెట్టును ఢీకొని పెళ్లికుమారుడితో సహా కుటుంబసభ్యులు తీవ్ర గాయాలపాలైన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాలిలా వున్నాయి... దాచేపల్లి నగర పంచాయతీ నారాయణపురంలో విద్యుత్ శాఖలో ఎల్ఐగా పనిచేస్తున్న కంద్రాతి హనుమంతరావు కుమారుడు శశికుమార్‌కు తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం పాల్వంచలో నిశ్చితార్థం కోసం కారులో ఆదివారం బయలుదేరారు. సీతానగరం సమీపంలో ముందుగా వెళ్తున్న ద్విచక్ర వాహనం నడుపుతున్న వ్యక్తి బండికి ఆయిల్ క్యాన్ అమర్చుకొని కారుకు ముందుగా వెళ్తున్నాడు. బండికి ఆయిల్‌క్యాన్ వుండటంతో ద్విచక్రవాహనానికి కారు తగులుతుందేమోనన్న అనుమానంతో కారును రోడ్డు మార్జిన్‌కు సైడు తీశాడు. కారు వేగంగా వెళ్తుండటంతో అదుపుతప్పి అదే వేగంతో రోడ్డు పక్కనే వున్న చెట్టును బలంగా ఢీకొట్టింది. కారులో ముందు కూర్చున్న పెళ్లికుమారుడు కంద్రాతి శశి కుమార్, తల్లి పద్మావతి, పిన్ని రాజ్యలక్ష్మీ, వదిన ఓరుగంటి అంజలి, బావమరిది ఓరుగంటి శంకర్‌లకు తీవ్రగాయాలయ్యాయి. ప్రమాదం జరుగటంతో స్థానికులు కారులో ఇరుక్కుపోయిన వారిని బయటకు తీసి 108 వాహనంలో సమీపంలో వున్న బోనకల్లు, వైరా, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించారు. ఈ ప్రమాదం జరిగిన వెంటనే కారులో ఎయిర్ బ్యాగ్‌లు తెరుచుకోవడంతో ప్రాణాపాయం తప్పింది. పెళ్లికుమారుడు శశికుమార్ కాలుకు తీవ్రగాయమైంది.



ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పద్మావతి

విద్యుదాఘాతంతో యువకుడి మృతి

- గుట్టుచప్పుడు కాకుండా మృతదేహాన్ని తరలించిన యాజమాన్యం

దుర్గి, జూన్ 10: షార్ట్‌సర్క్యూట్‌తో యువకుడు మృతిచెందిన ఘటన మండలంలోని కాకిరాల శివారులో వినీత్ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఫార్మసీ కంపెనీలో చోటుచేసుకుంది. నక్కా గణేష్ (27) వినీత్ లైఫ్ సైన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో కొంతకాలంగా ఫిట్టర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం కంపెనీకి నీరు కోసం బోరు మోటారు స్విచ్ ఆన్ చేయడానికి దగ్గర్లోని పొలం వద్దకు వెళ్లాడు. స్విచ్ వేయగానే బోర్డు నుంచి షార్ట్ సర్క్యూట్ అవడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. సమాచారం తెలుసుకున్న యాజమాన్యం మృతదేహాన్ని గుట్టుచప్పుడు కాకుండా మాచర్ల పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. సమాచారం తెలుసుకున్న ఎస్ఐ కోటయ్య సంఘటనా స్థలానికి చేరుకొని యాజమాన్యాన్ని ప్రశ్నించారు. పొంతనలేని సమాధానం చెప్పడంతో పలు అనుమానాలను దారితీస్తోంది. మృతుడు గణేష్ వెల్దుర్తి మండలం పట్లవీడుకు చెందినవాడు. మృతునికి భార్య శ్రావణి ఉన్నారు. ఆరు రోజుల క్రితమే పాప జన్మించింది.



గణేష్ (ఫైల్ ఫొటో)

వైసీపీ బాధిత కుటుంబానికి ప్రమాణస్వీకార ఆహ్వానం

రేపల్లె, జూన్ 10: అక్కను వేధిస్తున్నారని ప్రశ్నించిన తమ్ముడు ఉప్పాల అమర్‌నాథ్‌గౌడ్‌ను వైసీపీ మూకలు దారుణంగా పెట్రోల్ పోసి చంపివెయ్యటంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం కలిగించింది. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 12వతేది ప్రమాణస్వీకారానికి వైసీపీ బాధితులైన చెరుకుపల్లి మండలం ఉప్పాలవారిపాలెంకు చెందిన సోదరి ఉప్పాల హేమశ్రీ, తల్లి మాధవికి ప్రత్యేక ఆహ్వానం పంపించారు. దీంతో సోదరి హేమశ్రీ మాట్లాడుతూ కష్టకాలంలో మాకు ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్ అప్పటి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అండగా నిలిచి భరోసాను కల్పించారని నా ఉన్నత చదువుల నిమిత్తం ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అవకాశం కల్పించారని కన్నీటి పర్యంతమయ్యింది. ఈ రోజు మా కుటుంబాన్ని గుర్తుపెట్టుకుని ప్రమాణ స్వీకారానికి ఆహ్వానించటం గర్వంగా ఆనందంగా ఉందన్నారు.



చంద్రబాబు ప్రమాణస్వీకారానికి ఆహ్వానం అందిన ఉప్పాల అమర్‌నాథ్‌గౌడ్ తల్లి, సోదరి

ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలల అధ్యాపకులకు శిక్షణ

పెదకాకాని, జూన్ 10: వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలోని సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ నోడల్ కేంద్రంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ అధ్యాపకులకు వారంపాటు శిక్షణ సోమవారం ప్రారంభమైంది. ఈ కార్యక్రమాన్ని సాంకేతిక విద్య జాయింట్ డైరెక్టర్ వి.పద్మారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధ్యాపకులకు ఆటోమేషన్, పి.ఎల్.సి ప్రోగ్రామింగ్, ట్యాగ్స్, టైమర్స్, ఆర్గనైజేషన్ బ్లాక్స్, డేటా బ్లాక్స్, అధునాతన సాంకేతిక అంశాలలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ టెక్నికల్ టీచర్స్ ట్రైనింగ్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలో శిక్షణను అందించనున్నారని తెలిపారు. ఈనెల 15 వరకూ నిర్వహిచనున్న ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాలిటెక్ కళాశాలలకు చెందిన ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగానికి చెందిన అధ్యాపకులు పాల్గొంటారని చెప్పారు. వీవీఐటి చైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్ మాట్లడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులకు ఉపయోగకరమైన ఇటువంటి కార్యక్రమం వివిఐటిలో జరగటం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వై.మల్లికార్జునరెడ్డి, ఎస్.బి. టి.ఈ.టి కార్యదర్శి కె.వి.రమణబాబు, ఎన్.ఐ.టీ. టీ.టీ.ఆర్, చెన్నై ప్రొఫెసర్ జి.ఏ.రాతి, ఆంధ్ర ప్రదేశ్ సాంకేతిక విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్స్ కె.విజయభాస్కర్, ఎం.ఏ. వి. రామకృష్ణ, బి.కల్యాణ్, ఓ.ఎస్.డి బి.నాగేశ్వర రావు, ఏ.బి.వి సుబ్బారెడ్డి, ఎస్.బి.ఈ.టీ సహకార్యదర్శులు జానకిరామయ్య జి.వి.వి. సత్య న్నారాయణ మూర్తి పాల్గొన్నారు.



ప్రసంగిస్తున్న సాంకేతిక విద్య జాయింట్ డైరెక్టర్ వి.పద్మారావు, పక్కన చైర్మన్ విద్యాసాగర్ తదితరులు

గంజాయి విక్రేతల అరెస్టు

- 2 కేజీల గంజాయి స్వాధీనం
- 8 మంది నిందితుల అరెస్టు

తెనాలి, మారీసుపేట, జూన్ 10: పట్టణంలో గంజాయిని విక్రయిస్తున్న వ్యక్తును అరెస్టు చేసినట్లు డీఎస్పీ ఎం.రమేష్ తెలిపారు. సోమవారం త్రీటౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో స్వాధీనం చేసుకున్న గంజాయిని, నిందితుల వివరాలను తెలిపారు. ఆదివారం సాయంత్రం స్థానిక బాలాజీరావుపేటలోని తాడిబోయిన మస్తానమ్మకు చెందిన ముళ్ళ కంపలతో కూడిన ఖాళీ స్థలం వద్ద గంజాయి విక్రయిస్తున్నారన్న విశ్వసనీయ సమాచారం మేర సీఐ ఎస్ రమేష్‌బాబు తన సిబ్బందితో దాడి చేసి మహమ్మద్ సర్దార్, షేక్ అబ్దుల్ రెహమాన్, రాపోలు నరసింహరావు, జమ్మల్లమూడి గోపి, దిడ్ల ప్రభుదేవా, ఆకురాతి భరత్, సయ్యద్ మహమ్మద్ సోహెల్ , కొమ్మతోటి పాల్‌రాజులను అదుపులోకి తీసుకొని, విచారించామన్నారు. వారు ముఠాగా ఏర్పడి ఒరిస్సా రాష్ట్రం నుమచి 2 కేజీల గంజాయిని రూ.40 వేలకు కొనుగోలు చేసి వాటిని తెనాలిలో చిన్న, చిన్న ప్యాకెట్‌లుగా విక్రయిస్తున్నారని తెలిపారు. వీరివద్ద నుండి 2 కేజీ గంజాయిని, స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశామని తెలిపారు. గత రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌తో భేటీ అయిన పోలీసు అధికారులుతో గంజాయిపై ఉక్కుపాదం మోపాలని, శాంతి భద్రతలపై దృష్టి పెట్టాలని ఆదేశాలు ఇచ్చారు. ఆ ఆదేశాల మేరకు నిషేదిత గంజాయి విక్రేతలపై దృష్టిపెట్టామని డీఎస్పీ రమేష్ తెలిపారు. నిందితులను పట్టుకున్న సీఐ ఎస్ రమేష్‌బాబు, ఎఎస్సై దేవాప్రసాద్, పీసీలు పి మురళి, వి శ్రీహరి, డి సురేష్, సిచ్ శ్రీరామమూర్తిలను అభినందించారు.



గంజాయి ప్యాకెట్స్‌ను, నిందితుల వివరాలను తెలుపుతున్న డీఎస్పీ రమేష్, సీఐ రమేష్‌బాబు, ఎస్సై వెంకటేశ్వరావు తదితరులు

చంద్రబాబు సంకల్పంతోనే అమరావతికి మంచి రోజులు

- మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు

చిలకలూరిపేట అర్బన్, జూన్ 10: చంద్రబాబు సంకల్ప బలంతోనే అమరావతికి మంచి రోజులు తిరిగి వచ్చాయని, ఆంధ్ర ప్రజలు అందరి కలల రాజధాని నిర్మాణం అతి త్వరలోనే పూర్తవుతుందని మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. అమరావతి పూర్వవైభవం దిశగా ప్రస్తుతం మొదలైన పనులు రానున్న రోజుల్లో పూర్తిస్థాయిలో పట్టాలెక్కనున్నాయని ప్రత్తిపాటి స్పష్టం చేశారు. సోమవారం తన నివాసంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నవ నగరాలతో నాడు రైతులకు చంద్రబాబు సీఆర్‌డీఏ తరఫున ఏం వాగ్దానం చేశారో అంతకుమించిన స్థాయిలో అమరావతి సర్వాంగ సుందరంగా సిద్ధం చేస్తామన్నారు. కూటమి ఘన విజయం, ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకార ఏర్పాట్ల నేపథ్యంలో రాజధాని అమరావతి ప్రాంతంలో పనుల్లో కదలిక సందర్భంగా తుళ్ళూరు, తాడేపల్లి, మంగళగిరి మండలాల్లో 20 గ్రామాల పరిధిలో 217.23 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఎక్కడ ఏం నిర్మించాలనేది సీఆర్‌డీఏ ప్రణాళికలో స్పష్టంగా ఉందన్నారు. వాటన్నింటి స్ఫూర్తితో దేశంలో అతి పెద్ద మెట్రో రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీగా సీఆర్‌డీఏ సరికొత్త చరిత్రను లిఖించబోతుందన్నారు. అమరావతి శంకుస్థాపన సందర్భంగా చంద్రబాబు తీసుకున్న సంకల్పబలంతోనే నేడు అమరావతి మళ్ళీ సగర్వంగా నిలబడబోతుందన్నారు.

లాం ఫాంలో మిరప విత్తనాలు అమ్మకానికి సిద్ధం

గుంటూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): ఉద్యాన పరిశోధనా స్థానం లాం పారంలో ఈ నెల 13వ తేదీ(గురువారం) నుంచి ఎల్.సి.ఎ-625, ఎల్.సి.ఎ-643 మిరపరకాల ఫౌండేషన్ విత్తనం అమ్మనున్నట్లు పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.గిరిధర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వీటిలో ఎల్.సి.ఎ-643 రకం కాయలు బాగా పొడవుగా, లావుగా, అధిక ఘాటు, రంగు కలిగి ఎండిన కాయలు బ్యాడిగ రకం వలె ముడతలతో ఉంటాయన్నారు. ఈ రకం పచ్చిమిరప, ఎండు మిరపకు అనువైన రకమని చెప్పారు. ఎల్. సి ఎ-625 రకం కాయలు మధ్యస్థ పొడవుతో సన్నగా ఉండి, అధికమైన ఘాటుతో మంచి రంగును కలిగి ఉంటాయి. కోత ఆలస్యమైనప్పటికి కాయ రంగును కోల్పోదు. కాయ నిల్వలో కూడా 2-3 నెలలు రంగును కోల్పోకుండా ఉంటుంది. బెట్టను తట్టుకోగల రకం. ఎద పెట్టి నాటుకోవటానికి మిక్కిలి అనుకూలమైన వెరైటీ. విత్తనాలు కొనదలచిన రైతులు నేరుగా ఉద్యాన పరిశోధనా స్థానం లాం ఫాంలో రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు విత్తనము లభ్యత వున్నంత వరకు పొందవచ్చును. కిలో విత్తనాల ధర రూ.1,200 మాత్రమేనన్నారు. పైన తెలియజేసిన మిరప విత్తనాలు కేవలం ఉద్యాన పరిశోధనా స్థానం, లాం పారం నందు మాత్రమే పొందగలరని, అవే పేర్లతో బయట ఎవరైనా ఈ విత్తనాలు అమ్మజూపినట్లతే రైతులు వాటిని కొని చేసి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. రైతులు ఫోన్ నెంబర్లు 99898 09554 / 73826 33661లను సంప్రదించ వచ్చని సూచించారు.

మృతురాలి ఆచూకీ లభ్యం

పెదకాకాని, జూన్ 10: అనుమానస్పద స్థితిలో మృతి చెందిన యువతి ఆచూకీని పోలీసులు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడికొండ మండలం రావెల గ్రామానికి చెందిన షేక్ అమీరున్(20)ను సత్తెనపల్లి టౌన్‌కి చెందిన షేక్ రఫీకి ఇచ్చి ఏడాది క్రితం వివాహం జరిపించారు. గత నెల 24 తేదీన రావెల గ్రామం నుంచి భార్య భర్తలు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. గుంటూరు ఆసుపత్రిలో చూపించుకునేందుకు వెళ్లారు. అయితే 25వ తారీకు ఉదయం పెదకాకాని వీఆర్వో సంస్థ వెనుక పొలాల్లో అమీరున్ మృతి చెంది పడి ఉంది. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు. అనుమానస్పద కేసు నమోదు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఇంటి నుంచి వెళ్లిన భార్యాభర్తలు తిరిగి రాకపోవడంతో బంధువులు తాడికొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా గత నెల 30న మిస్సింగ్ కేసు నమోదు చేశారు. భర్త అదృశ్యం కాగా, భార్య అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. భర్త ఆచూకీ లభిస్తే కానీ ఈ కేసులో మిస్టరీ తేలుతుంది.

చెరువులో అక్రమ మట్టి తవ్వకాలు

యడ్లపాడు, జూన్ 10: యడ్లపాడు మండలం మైదవోలు మైనర్ ఇరిగేషన్ చెరువులో అక్రమంగా చేస్తున్న మట్టి తవ్వకాలను పోలీసులు సోమవారం అడ్డుకున్నారు. అనుమతులు లేకుండా చెరువులో మట్టి తవ్వకాలు చేస్తున్నారంటూ స్థానికులు అందించిన సమాచారంతో పోలీసులు తవ్వకాలు నిర్వహిస్తున్న చెరువు వద్దకు చేరుకుని తవ్వకాలను నిలిపి వేశారు. అక్కడ ఉన్న జేసీబీని, రెండు ట్రాక్టర్‌లను సీజ్‌చేసి స్టేషన్‌కు తరలించారు. గ్రామానికి చెందిన ఓ వైసీపీ నాయకుడు ఈ తవ్వకాలను చేస్తున్నట్లు సమాచారం.

వైసీపీ కౌన్సిలర్ల రహస్య భేటీ

సత్తెనపల్లి, జూన్ 10: రాష్ట్రంలో టీడీపీ అధికారంలోకి రావటం, సత్తెనపల్లి శాసన సభ్యునిగా కన్నా విజయం సాధించటంతో పట్టణంలోని వైసీపీ కౌన్సిలర్లు టీడీపీ వైపు దృష్టి సారించారు. ఆదివారం 16 మంది వైసీపీ కౌన్సిలర్లు రహస్యంగా సమావేశం అయ్యారు. చైర్‌పర్సన్ లేకుండా, 24వ వార్డు వైసీపీ కౌన్సిలర్ లేకుండా పట్టణంలోని 16 మంది వైసీపీ కౌన్సిలర్లు సమావేశం అవ్వటం పట్టణంలో చర్చనీయాంశంగా ఉంది. ఎమ్మెల్యే కన్నాను కలసి టీడీపీలో చేరటానికి రంగం సిద్ధం చేసుకున్నట్టు తెలుస్తుంది. కౌన్సిలర్ల సమావేశం పట్టణంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

14,739 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, జూన్ 10(ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు సోమవారం 22,442 టిక్కీల మిర్చి విక్రయానికి రాగా అందులో 14,739 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 7,703 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8000	15200
నెంబరు. 5	7500	15000
273	11000	15000
341	8000	అ18000
4884	--	--
సూపర్ 10	--	--
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	19500
బ్యాడిగి	8000	18500
దేవనూరుడీలక్స్	8000	12000

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
తెల్లకాయలు	5000	10000
ఏసీ కామన్ వెరైటీ		
334	12500	12600
నెంబరు. 5	15000	15000
4884	13000	13000
సూపర్ 10	--	--
ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	14000	19500
బ్యాడిగి	13000	15000
దేవనూరుడీలక్స్	13000	13000
తెల్లకాయలు	6500	10000

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.30
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	147, 156,167
చికెన్ విత్ స్కిన్	284.00
చికెన్ స్కిన్ లెస్	294.00

పల్నాడు వార్తలు

మాచర్ల ◆గురజాల ◆ సత్తెనపల్లి ◆ పెదకూరపాడు

చంద్రబాబును కలిసిన బ్రహ్మారెడ్డి



మాచర్లటౌన్, జూన్ 10: రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈనెల 12న ప్రమాణ స్వీకారం చేయబోతున్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును సోమవారం మంగళగిరిలోని సీ కన్వెన్షన్‌లో మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాచర్ల నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించిన జూలకంటి బ్రహ్మారెడ్డిని చంద్రబాబు అభినందించారు.

మాచర్ల నుంచి బెంగళూరుకు ఆర్టీసీ సర్వీసు

మాచర్ల రూరల్, జూన్ 10: మాచర్ల ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి బెంగళూరుకు నూతన ఆర్టీసీ సర్వీసును ఏర్పాటు చేసినట్లు మాచర్ల డిపో మేనేజర్ పిచ్చయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాచర్ల నియోజకవర్గం నుంచి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, వారి తల్లిదండ్రులు, వ్యాపారులు, విద్యార్థులు అధికసంఖ్యలో బెంగళూరుకు ప్రయాణిస్తుండడాన్ని దృష్టిలో ఉంచుకొని నూతన సర్వీసును ప్రారంభించినట్లు తెలిపారు. మాచర్ల నుంచి బెంగుళూరుకు నేరుగా ప్రయాణించడానికి ప్రయాణికులకు ఈసర్వీసు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని డిపో మేనేజర్ పిచ్చయ్య తెలిపారు.

రెంటచింతలకు డీఎంహెచ్‌వో రాక

- డయేరియా మృతుడి కుటుంబానికి పరామర్శ
- ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన



సైడ్ కాలువలను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

రెంటచింతల, జూన్ 10: 'ప్రబలిన డయేరియా.. వ్యక్తి మృతి.. పలువురుకి ఆస్పత్రుల్లో చికిత్స' అనే శీర్షికన సోమవారం ఆంధ్రజ్యోతిలో ప్రచురితమైన కథనానికి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారులు స్పందించారు. డయేరియాతో మృతిచెందిన పేరూరి చినచంద్రయ్య కుటుంబీకులను పరామర్శించి వివరాలను సేకరించారు. అలాగే పిడుగురాళ్ల,మాచర్ల ప్రయివేట్ ఆసుపత్రుల్లో చికిత్సపొందుతున్న యామర్తి తిరుపతమ్మ, హవేలా, ఆత్మకూరి లక్ష్మయ్య ఆరోగ్య పరిస్థితులపై వాకబు చేశారు. సైడ్ కాలువలను పరిశీలించగా వాటర్ పైప్‌లుండడాని గమనించారు. తాగునీటి పైపులు మురుగు కాలువలో ఉంటే రోగాలు వచ్చే ప్రమాదముందన్నారు. ఈ విషయంపై ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ నరేంద్రారెడ్డి, సెక్రటరీ జీ.కోటేశ్వరరావులతో మాట్లాడారు. ఈయన వెంట ఎపిడమాలిజిస్ట్ డాక్టర్ సుబ్రమణ్యం, పీహెచ్‌సీ డాక్టర్ ఎస్.కృష్ణారెడ్డి తదితరులు ఉన్నారు.



టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను మర్యాద పూర్వకంగా కలసిన తెలుగు యువత పట్టణ మాజీ అధ్యక్షుడు ఎలినేడి శ్రీనివాస్, గుంటూరు నగర మాజీ మేయర్ కన్నా నాగరాజు. - సత్తెనపల్లి



జనసేన పీఏసీ చైర్మన్, తెనాలి ఎమ్మెల్యే నాదెండ్ల మనోహర్‌ను సోమవారం తెనాలిలో మర్యాద పూర్వకంగా కలసిన సత్తెనపల్లి జనసేన నేత బొర్రా వెంకట అప్పారావు మనోహర్‌ను సన్మానించి పుష్పగుచ్ఛం అందించారు. - సత్తెనపల్లి

మండల సమాఖ్యలో రికార్డుల తారుమారు

- విచారణ జరిపించాలని పలువురు ఉద్యోగుల డిమాండ్

నకరికల్లు,జూన్10: నకరికల్లు మండల సమాఖ్య కార్యాలయంలో రికార్డులు తారుమారుపై విచారణ చేపట్టాలని పలువురు ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా కార్యాలయానికే హాజరుకాని వెలుగు ఉద్యోగులు ఎన్నికల కోడ్ సమయంలో ఇంటర్నల్ ఆడిట్‌పేరుతో రికార్డులను తారుమారు చేశారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. సాధారణ పనిదినాల్లో విధులకు హాజరు కాక పోవటమే కాకుండా హాజరైన అరకొర రోజుల్లో రిజిస్టర్లలో సంతకాలు చేసి వెళ్ళి పోతున్నట్టు ఆరోపణలు ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం వరకు ఎకౌంటెంట్ మినహా వెలుగు సిబ్బంది ఎవ్వరూ హాజరు కాకపోవటం గమనార్హం. ఫోన్‌లో ఆన్‌లైన్‌లో వివరణ కోరేందుకు ప్రయత్నించినా ఒక సీసీ మాత్రం అందుబాటులోకి రాలేదు.

ఎన్నికల కోడ్ సమయంలో ఇంటర్నల్ ఆడిట్‌పై అనుమానం

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో ఇంటర్నరల్ ఆడిట్ పేరుతో రికార్డులను తారు మారుచేశారని, ఆరోపణలు బలంగా ఉన్నాయి. సాధారణ సమయాల్లో ఇంటర్నల్ ఆడిట్ నిర్వహించు కోకుండా లేదా ఎన్నికల కోడ్ పూర్తయి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే నిర్వహహించాల్సిన ఇంటర్నల్ ఆడిట్ ఎన్నికలు పూర్తయి ఫలితాలు వచ్చిన సమయంలో నిర్వహించినట్టు అధికారులు చెప్పటం పలు అనుమానాలకు తావిస్తుంది. రికార్డులను తారు మార చేసేందుకు అధికారులు గుట్టు చప్పుడు కాకుండా అధికారులు ఈ తతంగం నడిపినట్టు అనుమానాలు వ్యక్త మవుతున్నాయి. కొత్త ప్రభుత్వం ఏర్పాటు అయ్యి అధికారికంగా నిర్వహించాల్సిన తనిఖీలు ఎన్నికల విధుల్లో ఉన్న ఈ తరుణంలో నిర్వహించటం పై విచారణ జరిపించాలని ప్రత్యేక దర్యాప్తు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

మండల సమాఖ్యలో సిబ్బంది కొరతతో కొన్నిచోట్ల ఇన్‌చార్జులుగా నియమించినట్టు డీఆర్‌డీఏ పీడీ బాలు నాయక్ తెలిపారు. ఇటీవల జరిగింది ఇంటర్నల్ ఆడిటే మాత్రమేనని, చట్ట బద్దమైన ఆడిట్ జరిగే సమయం అందరికీ తెలియ జేస్తామని ఆయన చెప్పటం గమనార్హం.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

బెల్లంకొండ, జూన్ 10 : శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ రాజేష్ హెచ్చరించారు. సోమవారం బెల్లంకొండ మండలంలోని మన్నె సుల్తాన్‌పాలెం గ్రామంలో తనిఖీలు చేపట్టారు. అంతేగాకుండా గ్రామంలో 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. గ్రామంలో ఆదివారం సాయంత్రం టీడీపీ, వైసీపీ వర్గాల వారు బాహాబాహీకి దిగిన విషయం పాఠకులకు విదితమే. దీనిలో భాగంగానే గ్రామంలో పోలీసు పికెట్‌తో పాటు 144 సెక్షన్ అమలు చేస్తున్నారు.

తంగెడలో టీడీపీ విజయోత్సవ ర్యాలీ

దాచేపల్లి, జూన్ 10: సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ భారీ మెజారిటీతో గెలుపొందడంతో తంగెడ గ్రామంలో డిజెలు ఏర్పాటు చేసి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. సోమవారం గ్రామంలో మహిళలు విజయోత్సవాలలో అధికంగా పాల్గొని తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు.

రైలు నుంచి జారిపడి ఉపాధ్యాయుడి మృతి

సత్తెనపల్లిరూరల్ జూన్10: రైల్లో నుంచి జారిపడి ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన మండలంలోని గుడిపూడి రైల్వేస్టేషన్ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. ఈ ఘటనపై సోమ వారం నడికూడి రైల్వే ఎస్ఐ శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ.. సత్తెనపల్లి పట్టణానికి చెందిన షేక్ ఆదం షఫీఉల్లా (49) అనే వ్యక్తి రైల్లో సత్తెనపల్లి వస్తుండగా గుడిపూడి రైల్వేష్టేషన్ మార్గంలోకి రాగానే రైలు బోగి గేటు వద్ద నిలబడి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఎస్ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

బెల్లంకొండ, జూన్ 10 : బెల్లంకొండ మండలంలోని మన్నె సుల్తాన్ గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యమ్మాజీగూడెం గ్రామానికి చెందిన, చందా ఖాళీ దాసుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల వివరాల ప్రకారం... ఖాళీదాసు బెల్లంకొండ నుంచి తన స్వగ్రామమైన యమ్మాజీ గూడెం గ్రామానికి బయలు దేరారు. మన్నె సుల్తాన్‌పాలెం గ్రామ సమీపంలోనికి రాగానే బైక్ అదుపు తప్పి బోల్తా కొట్టింది. ఈ సంఘటనలో కాళి దాసు తలకు, కాళ్ళకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం క్షత గాత్రుడిని 108 వాహనంలో ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఆలస్యంగా వచ్చినా.. అద్భుత విజయం

- ప్రజల నమ్మకాన్ని గెలుచుకున్న భాష్యం ప్రవీణ్
- 19కి 14 రౌండ్లలోను, ఐదు మండలాల్లోను మెజార్టీలు



ప్రత్యేక వాహనం పై భాష్యం ప్రవీణ్(ఫైల్ ఫోటో)



చంద్రబాబుతో భాష్యం ప్రవీణ్ (ఫైల్)

క్రోసూరు, జూన్ 10: భాష్యం ప్రవీణ్ ఈ ఎన్నికలకు నెల రోజుల ముందు అంటే ఏప్రిల్ మొదటివారం వరకు పెదకూరపాడు నియోజకవర్గ ప్రజలకు పరిచయం లేని పేరు. ఏప్రిల్ మొదటి వారంలో అమరావతి, అచ్చంపేట మండలం ఓర్వకల్లు దేవాలయాల్లో పూజా కార్యక్రమాలు నిర్వహించి నియోజకవర్గంలో భాష్యం ప్రవీణ్ ప్రవేశించారు. అప్పటి నుంచి అలుపెరగకుండా తిరుగుతూ ప్రజల్లో మమేకమయ్యారు. నియోజక వర్గంలోని 19 రౌండ్లలో 14 రౌండ్లలోను, ఐదు మండలాల్లో మెజార్టీలు సాధించారు. ఈవీఎం ఓటింగ్‌లో సుమారు 21 వేల మెజార్టీ ఆయనకు లభించింది. 1,11,175 ఓట్లు భాష్యం ప్రవీణ్‌కు లభించగా ఆయన సమీప వైసీపీ అభ్యర్థి నంబూరు శంకరరావుకు 90,695 ఓట్లు లభించాయి. మొత్తం 19 రౌండ్లలో మొదటి రౌండ్‌లో టీడీపీ అభ్యర్థి భాష్యం ప్రవీణ్‌కు 545 ఓట్లు లభించగా 2, 3, 4, 5 రౌండ్లలో సుమారు 1300 మెజార్టీ వైసీపీ అభ్యర్థి నంబూరు శంకరావుకు లభించింది. 6వ రౌండ్ నుంచి భాష్యం ప్రవీణ్ వరుస మెజార్టీలు సాధించారు. 6వ రౌండ్‌లో 1253, 7వ రౌండ్‌లో 429, 8వ రౌండ్‌లో 2,039, 9లో 1045, 10లో 347, 11లో 1709, 12లో 1944, 13లో 1147, 14లో 620 మెజార్టీలో లభించగా 15వ రౌండ్‌లో మాత్రం వైసీపీ అభ్యర్థికి 244 మెజార్టీ లభించింది. మళ్ళీ 16వ రౌండ్‌లో ప్రవీణ్‌కు 2,519, 17లో 3,316, 18లో 3,822, 19లో1234, మొత్తం 20,500 మెజార్టీ ప్రవీణ్‌కు లభించింది. నియోజకవర్గంలో ఆయన ఆలస్యంగా ప్రవేశించినప్పటికీ అలవోక విజయం సాధించారని చెప్పవచ్చు. నియోజకవర్గంలో ప్రవీణ్ ప్రవేశించిన ప్పటి నుంచి ఆయనలోని నాయకత్వ లక్షణాలు, కలుపుగోలు తనంతో పాటు టీడీపీ యంత్రాంగం, ఆయనకు కుడి భుజంగా పనిచేసిన కంచేటి సాయి, ఆయన అనుచరులు ప్రవీణ్ ఘన విజయానికి కారణా లుగా చెప్పవచ్చు.

పెదకూరపాడు నియోజకవర్గంలోని మొత్తం ఐదు మండలా ల్లోను ప్రవీణ్‌కు మెజార్టీలు లభించాయి. బెల్లంకొండ మండలంలో 685, అచ్చంపేట మండలంలో 161, క్రోసూరు మండలంలో 4,613, పెదకూరపాడు మండలంలో 4,198, అమరావతి మండలంలో 10,681 రికార్డు మెజార్టీ భాష్యం ప్రవీణ్ సాధించారు. గతంలో ఇక్కడ విజయాలు సాధించిన ఎమ్మెల్యేలు ఎవ్వరూ మొత్తం పూర్తి మండలాల్లో మెజా ర్టీలు సాధించిన దాఖలాలు లేవని చెప్పవచ్చు. 2019 ఎన్నికల్లో అచ్చంపేట మండలంలో వైసీపీ అభ్యర్థికి 7,500 భారీ మెజార్టీ లభించగా ఈ సారి టీడీపీ అభ్యర్థి ప్రవీణ్‌కు స్వల్ప మెజార్టీ లభించటం విశేషం. ఇక క్రోసూరు మండలంలో 2019లో వైసీపీకి అభ్యర్థికి 4,500 మెజార్టీ లభించగా ఈ ఎన్నికల్లో ప్రవీణ్‌కు 4,600లకు పైగా మెజార్టీ సాధించారు. పెదకూరపాడు, అమరావతి మండలాల్లో 2019లోను టీడీపీ స్వల్ప మెజార్టీలనే సాధించింది. మొత్తం మీద ఈ ఎన్నికలకు భాష్యం ప్రవీణ్ నియోజకవర్గంలో ఆలస్యంగా ప్రవేశించి నప్పటికీ అలవోక విజయం సాధించారనటంలో సందేహం లేదు.

యరపతినేనికి శుభాకాంక్షల వెల్లువ

పిడుగురాళ్ళ, జూన్ 10: గురజాల శాసనసభ్యునిగా ఎన్నికైన యరపతినేని శ్రీనివాసరావును సోమవారం పిడుగురాళ్ల పట్టణ బులియన్ మర్చంట్ అసోసియేషన్ సభ్యులు గుంటూరులో కలిశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు యరపతినేనిని సన్మానించారు. అదేవిధంగా తెలుగు మహిళల ఆధ్వర్యంలో జానపాడు నిదానంపాటి అమ్మవారి దేవాలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే పోట్ల బ్రహ్మం, టీడీపీ శ్రేణులు పిడుగురాళ్ల గంగమ్మతల్లి దేవాలయంలో మొక్కు చెల్లించుకున్నారు.



యరపతినేనిని సత్కరిస్తున్న ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు



యరపతినేనిని సత్కరిస్తున్న బంగారం షాపుల అసోసియేషన్ సభ్యులు

యరపతినేనికి ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ నేతల సత్కారం

పిడుగురాళ్ల పట్టణ ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ సమావేశం సోమవారం పిడుగురాళ్లలో ఆ సంఘ నేతలు నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు గురజాల నూతన ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావును మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువాలతో సత్కరించారు. ఫొటోగ్రాఫర్ల అసోసియేషన్ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని యరపతినేని శ్రీనివాసరావు తెలిపారు. అలాగే తనను భారీ మెజార్టీతో గెలిపించిన గురజాల నియోకవర్గ ప్రజలకు, టీడీపీ బీజేపీ, జనసేన శ్రేణలకు యరపతినేని కృతజ్ఞతలు తెలిపారు.

ఆక్రమణదారులకు నోటీసులు

- 'యథేశ్చగా అక్రమ నిర్మాణాలు' ఆంధ్రజ్యోతి కథనానికి స్పందన
- స్థలాలను పరిశీలించిన మునిసిపల్ అధికారులు

పిడుగురాళ్ల, జూన్ 10: పిడుగురాళ్ల చెరువు భూమిలో యథేశ్చగా అక్రమ నిర్మాణాలను సోమవారం అధికారులు గుర్తించారు. సోమవారం ఆంధ్రజ్యోతి సంచికలో 'యథేశ్చగా అక్రమ నిర్మాణాలు అని ప్రచురితమైన కథనానికి మునిసిపల్ అధికారులు స్పందించారు. పట్టణ పరిధిలోని 27వ వార్డు, 14వ సచివాలయం పరిధిలో సర్వేనెం.203లో కొందరు స్థలాలను ఆక్రమించుకొని అక్రమంగా నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయాన్ని టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా గుర్తించడం జరిగింది. అయితే వాటిని అడ్డుకన్న దాఖలాలు లేవు. ఆంధ్రజ్యోతి కథనంతో స్పందించిన మునిసిపల్ అధికారులు సోమవారం చెరువుభూమి స్థలాన్ని పరిశీలించారు. అక్కడ అక్రమార్కులు చేపడుతున్న తాత్కాలిక నిర్మాణాలను నిలిపివే యడమే కాకుండా ఆక్రమణ దారులకు నోటీసులను సైతం జారీ చేశారు.



కన్నాకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఏపీ ఎన్జీవో నేతలు

కన్నాను కలసిన ఏపీ ఎన్జీవో నేతలు

సత్తెనపల్లి, జూన్10: సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణను సోమవారం ఏపీ ఎన్జీవో నేత పెండెం మణిరావు ఆధ్వర్యంలో పలువురు ఉద్యోగులు కలిసి బొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సందెపోగు అంబేద్కర్, సందెపోగు శ్రీనివాసరావు, రవిచంద్ర, చిలకా ప్రదీప్ కుమార్, నటరాజు, చందు, నాగేశ్వరరావు, సచివాలయ, రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

శిలాఫలకం ధ్వంసంపై కేసు

ముప్పాళ్ళ జూన్ 10: మండలంలోని గోళ్ళపాడు గ్రామ సచివాలయం ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టారు. సోమవారం విధులకు హాజరైన సిబ్బంది గమనించి పోలీసులకు పిర్యాదు చేశారు. పంచాయితీ కార్యదర్శి భార్గవ శ్యాం పిర్యాదు మేరకు కేసునమోదు చేసి విచారణ చేస్తున్నామని ఎస్ఐ హజరతయ్య ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



విత్తనాల షాపులో తనిఖీ చేస్తున్న నరసరావుపేట ఏడీఏ మస్తానమ్మ

విత్తనాల షాపుల్లో అధికారుల తనిఖీలు

దాచేపల్లి, జూన్10: దాచేపల్లిలోని విత్తనాల షాపుల్లో వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు. సోమవారం నరసరావుపేట ఏడీఏ మస్తానమ్మ, దాచేపల్లి ఏవో పాపకుమారిలు విత్తనాల షాపుల్లోని స్టాక్ రిజిస్టర్‌లను, ఇన్‌వాయిస్‌లను, ఫోర్స్ ఆఫ్ సర్టిఫికెట్‌లను, నిల్వలను పరిశీలించారు. డీలర్లు ఫోర్స్ ఆఫ్ సర్టిఫికెట్ లేకుండా విత్తనాలు అమ్మవద్దని ఆదేశించారు. అక్రమాలకు పాల్పడితే 1983 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నకరికల్లు: మండలంలోని నరసింగపాడు, నకరికల్లు విత్తనాల దుకాణాల్లో జేడీఏ మస్తానమ్మ, ఏవో దేవదాసులు తనిఖీలు నిర్వహించారు. నాణ్యత ప్రమాణాలను పరిశీలించటానికి ప్రయోగ శాలకు పంపించారు. అధీకృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు.

యార్డు చైర్మన్ పదవికి రాజీనామా

సత్తెనపల్లి రూరల్ జూన్ 10 : సత్తెనపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పదవికి పెండెం బాబురావు సోమవారం రాజీనామా చేశారు. ఈ మేరకు రాజీనామా లేఖను యార్డు కార్యదర్శి శివారెడ్డికి అందజేశారు. వ్యక్తిగత కారణాల వలన చైర్మన్ పదవికి రాజీనామా చేసినట్లు ఆయన లేఖలో పేర్కొన్నారు.

దాచేపలి: గురజాల,దాచేపల్లి వ్యవసాయ మార్కెట్‌యార్డు కమిటీ చైర్మన్ కలకండ అంద్రయ్య తన పదవికి రాజీనామా చేశారు. సోమవారం దాచేపల్లి మార్కెట్‌యార్డు కార్యదర్శి శ్రీనివాసరావు తెలియజేస్తూ ఇప్పటివరకు చైర్మన్‌గా పనిచేసిన కలకండ అంద్రయ్య తన పదవికి రాజీనామా చేసినట్లు లిఖితపూర్వకంగా అందజేశారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో నామినేటెడ్ పోస్టుల్లో పదవి చేపట్టిన అంద్రయ్య ఇటీవల జరిగిన ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నామినేటెడ్ పదవులు చేపట్టిన వారు చైర్మన్‌తో పాటు డైరెక్టర్లు కూడా తమపదవులకు రాజీనామా చేశారు.

పౌష్టికాహారం పంపిణీ

సత్తెనపల్లిరూరల్, జూన్ 10: మాగులూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ మాగులూరి భానుప్రకాష్ ఆర్థిక సహకారంతో మండలంలోని ఫణిదం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వివిధ పరీక్షల నిమిత్తం హాజరయ్యే గర్భిణీలకు సోమవారం పౌష్టికాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ డాక్టర్ ప్రదీప్, మీనక్కమ్మ, వరలక్ష్మి, గట్టినేని నరసింహారావు, ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఒప్పిచర్ల ఉప సర్పంచ్ రాజీనామా

కారంపూడి, జూన్ 10: మండలంలోని ఒప్పిచర్ల ఉప సర్పంచ్ ఇరుకుదిండ్ల రమణ సోమవారం తన పదవికి రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో తాను రాజీనామా చేసినట్లు ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. రాజీనామా పత్రాన్ని ఎంపీడీవో గంటా శ్రీనివాసరెడ్డికి అందజేసినట్లు తెలిపారు.

గాలివానకు నేలకొరిగిన భారీ వృక్షం

- మాచర్లలో ట్రాఫిక్‌కు అంతరాయం



రహదారిపై నేలకొరిగిన భారీ వృక్షం

మాచర్లటౌన్, జూన్ 10: మాచర్ల పట్టణంలోని నాగార్జున కళా మందిరం సెంటర్లో ప్రధాన రహదారిపై సోమవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ఓ భారీ వృక్షం రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. అయితే చెట్టువేర్లు పైకి రావడంతో పురపాలక సంఘం పైపు లైను ధ్వంసమైంది. దీంతో నీరు వృథాగా పోతూ ఉంది. చెట్టు కింద నిలిపివుంచిన ద్విచక్ర వాహనాలు చెట్టు నేలకొరిగినప్పుడు ధ్వంసమయ్యాయి. విషయం తెలుసుకున్న పురపాలకసంఘ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి రోడ్డుపై నుంచి చెట్టును తొలగించే పనులు చేపట్టారు. పెద్ద వృక్షం రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాలకు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి మరో మార్గంలో వెళ్లేలా చర్యలు చేపట్టారు.



కేక్‌కట్ చేసిన కన్నా లక్ష్మీనారాయణ, రామస్వామి తదితరులు

ఘనంగా బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలు

సత్తెనపల్లి, జూన్ 10 : పట్టణంలోని టీడీపీ ప్రజా వేదికలో సోమవారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ నాయకత్వంలో హిందూపురం శాసన సభ్యుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. కన్నా కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, కోమటినేని శ్రీనివాసరావు, కట్టా రమేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆదరణ మల్లమాంబ వృద్ధాశ్రమంలో వృద్ధులకు అన్నదానం చేశారు.

కారంపూడి: సినీ హీరో, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు కారంపూడి పట్టణంలో ఘనంగా జరిగాయి. సోమవారం టీడీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి పంగులూరి పుల్లయ్య, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పంగులూరి అంజయ్యల ఆధ్వర్యాన కేక్‌ను కట్ చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఉన్నం లక్ష్మీనారాయణ, కటికల బాలకృష్ణ, తండా మస్తాన్‌జాని, చప్పిడి రాము, తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల : స్థానిక రామాలయంలో సెంటర్‌లో నందమూరి బాలకృష్ణ 64వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. మాజీ ఎంపీటీసీ ఎనిగండ్ల రమేష్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఆదూరి శివ, ఎనిగండ్ల శ్రీనివాసరావు, సాయిభరత్, చిన్నియాదవ్ తదితరులు పాల్గొన్నారు.

క్రోసూరు: క్రోసూరులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకల నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ శ్రేణులు భారీ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు, ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కాంద్రు కాశయ్య, మన్నెం శ్రీనివాసరావు, నలజాల కోటేశ్వరరావు, అనుముల వెంకట రామిరెడ్డి, షేక్ సలాం తదితరులు పాల్గొన్నారు.

నకరికల్లు: నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలను నకరికల్లు టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగోతు శౌరయ్య కేక్ కట్ చేసి పార్టీ శ్రేణులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఢీకొండ మహానంది, తిరుమలశెట్టి వెంకటరావు, దూదేకుల హుస్సేన్ బీ, షేక్ మహమ్మసా, షేక్ రంజాన్‌వలి, దూదేకుల హుస్సేన్‌బీ, పౌలు, శివయ్య, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్లంకొండ: స్థానిక టీడీపీ కార్యాలయంలో నందమూరి బాలకృష్ణ పుట్టిన రోజు వేడుకలను వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర మైనార్టీ సెల్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పీఎస్‌కే మస్తాన్ షరీఫ్ కేక్ కట్‌చేశారు. అనంతరం వృద్ధులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వెన్నా సీతారామిరెడ్డి, సర్పంచ్ జ్యోతి సముద్రం, ఈమని వెంకటేశ్వరరావు, వెంకటరావు, మండల బీసీ సంఘం అధ్యక్షుడు గుంజా గంగారావు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా నివారణకు కృషి చేయాలి

- సబ్ యూనిట్ అధికారి చంద్రశేఖర్

రాజుపాలెం,జూన్10:మలేరియా నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సత్తెనపల్లి సబ్ యూనిట్ అధికారి చంద్రశేఖర్ కోరారు. మలేరియా నివారణ మాసోత్సవ ర్యాలీని సోమవారం మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో స్థానిక వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సత్తెనపల్లి సబ్ యూనిట్ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ మలేరియా వ్యాధి దోమల వలన ఒకరి నుండి మరొకరికి వ్యాపిస్తుందన్నారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అన్నారు. దోమల నివారణకు ప్రతి శుక్రవారం ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్లు జీవన్, ఉషారాణి, రోశయ్య, సీనియర్ అసిస్టెంట్ మహేష్‌బాబు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ లక్ష్మీదుర్గ, శిరీషబాయ్, శివమాధవి, ల్యాబ్ టెక్నీషియన్ రమాదేవి, హెల్త్ అసిస్టెంట్లు కోటేశ్వరరావు, ఏఎన్ఎంలు రాజ్యలక్ష్మీ, తిరుపతమ్మ తదితరులు ఉన్నారు.

ఖాళీ సీట్లకు దరఖాస్తు చేసుకోండి

నకరికల్లు, జూన్ 10 : దేచవరం మోడల్ స్కూల్లో 7వ తరగతిలో 42 సీట్లు, 8వ తరగతిలో 46 సీట్లు, 9వ తరగతిలో 39 సీట్లు, 10వ తరగతిలో 12 సీట్లు, ఖాళీగా ఉన్నాయని ప్రిన్సిపాల్ కే వేళాంగిని మేరి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు ప్రవేశం పొందుటకు తన కార్యాలయంలో సంప్రదించాలని ఆమె సూచించారు.

రైతులకు అందుబాటులో జింక్

దాచేపల్లి, జూన్ 10: పంటలకు అవసరమైన ముడిజింక్‌ను అందుబాటులో ఉంచామని, రైతులు అవకాశాన్ని వినియోగించుకోవాలని వ్యవసాయ అధికారులు సోమవారం తెలిపారు. పిడుగురాళ్లలోని వ్యవసాయమార్కెట్ యార్డులో కేజీ 50 రూపాయలు చొప్పున 10 కేజీల ప్యాకెట్‌ను 500 రూపాయలకు అందజేస్తారని అధికారులు తెలిపారు.



పెదకూరపాడులోని త్రిశక్తి పీఠం, అమ్మవారిని అలంకరించిన దృశ్యం

ఘనంగా త్రిశక్తి పీఠం ద్వితీయ వార్షికోత్సవం

పెదకూరపాడు, జూన్ 10 : నియోజకవర్గ కేంద్రమైన పెదకూరపాడు లోని త్రిశక్తి పీఠం ద్వితీయ వార్షికోత్సవాన్ని సోమవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. దేవాలయ శాశ్వత ధర్మకర్త పొట్టి నాగమల్లేశ్వరరావు సూచనలతో కార్యదర్శి పొట్టి మురళీకృష్ణ బృందం ప్రత్యేక పూజలనుర నిర్వహించారు. లక్ష్మీనారాయణ హోమం, సీతారామ కళ్యాణాన్ని త్రిశక్తి పీఠం పండితులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వచ్చినటువంటి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్న ప్రసాద వితరణ గావించారు.

మొక్కులు తీర్చుకున్న కూటమి నేతలు

సత్తెనపల్లిరూరల్, జూన్ 10: మండలంలోని గుడిపూడి గ్రామానికి చెందిన తెలుగు మహిళలు సోమవారం కోటప్పకొండలోని శ్రీ త్రికోటేశ్వర స్వామిని దర్శించుకొని తమ మొక్కు చెల్లించుకున్నారు. సార్వత్రిక ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించటం, చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనుండటం, భారీ మెజార్టీతో సత్తెనపల్లి నుంచి కన్నా లక్ష్మీనారాయణ, మంగళగిరి నుంచి నారా లోకేశ్ విజయ దుందుభి మోగించటంతో త్రికోటేశ్వరుని దర్శించుకుంటామని ఎన్నికలకు ముందు తాము మొక్కుకున్నామని తెలుగు మహిళలు తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం వేగంగా జరిగి ఆంధ్రప్రదేశ్ అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కొనకంచి పుల్లారావు, గద్దె అప్పారావు, ఆంజనేయులు, లగడపాటి గజానన, కొనకంచి అరుణాచలేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రెంటచింతల: మాచర్ల నియోజకవర్గం నుంచి జూలకంటి బ్రహ్మారెడ్డి భారీ మెజార్టీతో గెలవడంతో టీడీపీ నేతలు తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. సోమవారం వీపీ సౌత్‌లోని సాగరమాత చర్చి, ఎత్తిపోతల రంగనాధ స్వామి, శ్రీశైలం, నిదానంపాటి అమ్మవారు, కాణిపాకం వరసిద్ధి వినాయకుడి ఆలయాల వద్ద మొక్కులు చెల్లించుకున్నారు.

దుర్గి: టీడీపీ అభ్యర్థులు అఖండ మెజార్టీతో గెలుపొందడంతో కూటమి నేతలు విజయోత్సవ కార్యక్రమాల్లో మునిగి తేలుతున్నారు. మండలంలోని తేరాలలో గంగుల సిద్ధిరాజు, ఈశ్వరమ్మ దంపతులు సిద్ధేశ్వరస్వామి ఆలయం వద్ద కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రమైన దుర్గి బుడగజంగాల కాలనీలో భారీ కేక్‌ను కట్ చేశారు. ఆయా కార్యక్రమాల్లో నూరె వెంకటేశ్వర్లు, ఆకుల చిన చెన్నయ్య, రవి, కటకం భువన్నారాయణ, పెద్దిరాజు, కృష్ణ, మేకల భగవత్‌దాసు, రాచమంటి శ్రీనివాసరావు, ఉదారపు వెంకటేశ్వర్లు, గంగుల శివశంకర్, సుబ్బరావమ్మ, శివమణి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట



టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్, నారా భువనేశ్వరిలతో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ దంపతులు

లోకేశ్, భువనేశ్వరిలను కలిసిన అరవిందబాబు దంపతులు

నరసరావుపేట టౌన్, జూన్ 10: నరసరావుపేట నియోజకవర్గంలో టీడీపీ జెండా ఎగరేసే అవకాశం నారా చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో మాత్రమే సాధ్యమైందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. సోమవారం ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాసంలో నారా భువనేశ్వరి, టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేశ్‌లను డాక్టర్ చదలవాడ అరవింద బాబు దంపతులు కలిసి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవిందబాబు మాట్లాడుతూ సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని శాసనసభకు పంపించిన ఘనత నారా చంద్రబాబునాయుడుదని, తెలుగ దేశం పార్టీదని అన్నారు. జీవితాంతం ప్రజల కోసం అలుపెరగక పనిచేస్తానని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



సమావేశంలో పాల్గొన్న టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, టీడీపీ నాయకులు

శాంతి, భద్రతలకు టీడీపీ ప్రాధాన్యం

టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్

నరసరావుపేట టౌన్, జూన్ 10: తెలుగుదేశం ప్రభుత్వం శాంతి, భద్రతలకు ప్రాధాన్యం ఇస్తుందని టీడీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. సోమవారం నరసరావుపేటలోని టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ శాంతి భద్రతలను పరిరక్షించేందుకు కలెక్టర్, ఎస్పీ బలమైన ఎఫ్ఐఆర్‌లు నమోదు చేస్తున్నారన్నారు. 12న చంద్రబాబునాయుడు ప్రమాణస్వీకారం అనంతరం కొత్త ప్రభుత్వం పాలనకు శ్రీకారం చుడుతుందన్నారు. ఎన్‌డీఏలో భాగస్వామ్యంలో పదవుల తీసుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రానికి అమరావతి శుభసూచకం అన్నారు. ప్రమాణస్వీకారానికి ముందే మళ్ళీ ఒక వెలుగు తీసుకు రావడం కోసం, అడవిగా ఉన్న అమరావతిని తీర్చిదిద్దుతున్నందు చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. టీడీపీ ఎప్పుడూ సామాన్యుల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం కట్టుబడి ఉంటుందన్నారు. 12న ప్రమాణస్వీకారానికి ప్రధానిమంత్రి కూడా వస్తారని ఆశిస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశను ప్రగతిపథాన నిలపగలిగిన నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయటం కోసం తెలుగువారందరూ ఆనందంగా ఎదురుచూస్తున్నారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు గతంలో అమలుచేసిన సంక్షేమ పథకాలన్నీ అమలు పరుస్తారన్నారు. ఎన్డీఏలో చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ముఖ్యభూమిక వహిస్తున్నారన్నారు. సమావేశంలో బులియన్ మర్చంట్ రాష్ట్ర అధ్యక్షుడు కపలవాయి విజయకుమార్, వేములపల్లి వెంకట నరసయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్ కుమార్, రాపర్ల జగ్గారావు, దాసరి ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



డీఆర్‌వో కే వినాయకంకు వినతి పత్రం అందజేస్తున్న ప్యాప్టో నాయకులు

పీవో, ఏపీవోల సస్పెన్షన్ సరికాదు

● డీఆర్‌వోకు ప్యాప్టో నాయకుల వినతి

నరసరావుపేట టౌన్, జూన్ 10: మాచర్ల నియోజకవర్గం పాల్వాయి గేట్ పోలింగ్ బూత్ 202లో జరిగిన సంఘటనలో పీవో, ఏపీవోలను సస్పెండ్ చేయడం సరైన నిర్ణయం కాదని ప్యాప్టో నాయకులు అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని డీఆర్‌వో కే వినాయకంను కలిసి వినతిపత్రం అందజేశారు. సిట్ అధికారులు విచారణ జరుపగా వీడియో దృశ్యాలు ఆధారంగా అక్కడ విధుల నిర్వహిస్తున్న పీవో పీవీ సుబ్బారావు, ఏపీవో షేక్ షహనాజ్‌బేగంలను బాధ్యులుగా చేశారన్నారు. పీవో, ఏపీవోలపై సస్పెన్షన్‌లను ఎత్తివేసి వారిని విధులలో చేరడానికి అనుమతి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్‌టీఎఫ్ జాతీయ నాయకులు సీహెచ్ జోసఫ్‌సుధీర్‌బాబు, ప్యాప్టో చైర్మన్ బీ సంపత్‌బాబు, సెక్రటరీ జనరల్ పీ అశోక్, ఎస్‌టీయు జిల్లా అధ్యక్షుడు ఎల్‌వీ రామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సీహెచ్ చంద్రజిత్ యాదవ్, ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే ఉస్మాన్, ప్రధాన కార్యధర్శి మక్కెన శ్రీనివాసరావు, హెచ్‌ఎం అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, ప్రధానకార్యదర్శి పమ్మి వెంకటరెడ్డి, రులా అధ్యక్షుడు షేక్ ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

రెండు సొసైటీల పాలకవర్గ సభ్యుల రాజీనామాలు

శావల్యాపురం, జూన్ 10: మండలంలోని కారుమంచి, శావల్యాపురం సొసైటీలలో పాలకవర్గ సభ్యులుగా బాధ్యతలు నిర్వహిస్తున్న సొసైటీ చైర్మన్‌లు, డైరెక్టర్లు వ్యక్తిగత కారణాలతో సోమవారం తమ పదవులకు రాజీనామా చేసినట్లు సొసైటీ సీఈవోలు జాలాది నాగప్రసాద్, యేరువ వెంకటనారాయణ తెలిపారు. సీఈవోలు మాట్లాడుతూ శావల్యాపురం సొసైటీ చైర్మన్ నాగులపాటి చెన్నయ్య, డైరెక్టర్‌లు మద్దిగుంట్ల ఏడుకొండలు, ఒంగోలు ఆంజనేయులు, కారుమంచి సొసైటీ చైర్మన్ బొల్లా వెంకట సాంబశివరావు, డైరెక్టర్లు కావూరి చిననారాయణ, గంజినబోయిన కోటేశ్వరరావులు స్వచ్ఛందంగా అధికారులకు రాజీనామా పత్రాలను సమర్పించినట్లు తెలిపారు. రాజీనామా పత్రాలను పల్నాడు జిల్లా సహకార అధికారి యు.నాగశ్రీనివాస్‌కు పంపగా ఆయన రాజీనామాలను ఆమోదించినట్లు తెలిపారు. నూతన ప్రభుత్వ ఆధ్వర్యంలో త్వరలో సొసైటీలకు పాలకవర్గ సభ్యుల నియామకాలు జరుగుతాయని తెలిపారు.

విత్తనాల దుకాణాల్లో అధికారుల తనిఖీలు



రికార్డులను తనిఖీ చేస్తున్న ఏడీఏ శ్రీధర్‌రెడ్డి

వినుకొండ, జూన్ 10: పట్టణంలోని విత్తనాల దుకాణాలలో సత్తెనపల్లి ఏడీఏ శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం తనిఖీలు నిర్వహించారు. దుకాణాలలో విత్తనాల నిల్వలు, రికార్డులు, ధరల పట్టికలు తదితర అంశాలను తనిఖీచేశారు. ఈ సందర్భంగా ఏడీఏ శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ యజమానులు ఆథరైజ్డ్ కంపెనీల నుంచి సర్టిఫికెట్లు పొందిన విత్తనాలను మాత్రమే కొనుగోలుచేసి రైతులకు విక్రయించాలని తెలిపారు. ఎంఆర్పీ ధరల కంటే ఎక్కువ ధరలకు విత్తనాలు విక్రయించకుంటే చట్టపరమైన చర్యలు తీసుకొంటామని, విత్తనాలుకొన్న రైతులకు తప్పకుండా బిల్లులివ్వాలన్నారు. కార్యక్రమంలో ఏవో అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ ఎస్ఐ గా అనీల్



ఈపూరు, జూన్ 10: ఈపూరు ఇన్‌చార్జ్ ఎస్ఐగా ఐ అనీల్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఎస్ఐ ఎస్‌కే మహమ్మద్ ఫిరోజ్ సెలవుపై వెళ్ళడంతో అనీల్‌ను ఇన్‌చార్జ్ ఎస్‌గా ఎస్పీ మాలికాఖర్గ్ నియమించినట్లు తెలిపారు.

ఇంటర్‌లో చేరేందుకు దరఖాస్తుల ఆహ్వానం

బొల్లాపల్లి, జూన్ 10: స్థానిక మండల కేంద్రమైన కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల విద్యాలయంలో ఇంటర్ మొదటి సంవత్సరం చేరటానికి బైపీసీలో 20 సీట్లు ఖాళీలు ఉన్నాయని, అడ్మిషన్లు జరుగుతున్నాయని, ఉచిత విద్య, హాస్టల్ వసతి సౌకర్యం ఉందని, ఆసక్తి గల బాలికలు దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 8096581238 నెంబరును సంప్రదించాలన్నారు.

అధ్వానంగా జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు

ఏ శాఖ వారు పట్టించుకోక ప్రజలకు ఇక్కట్లు



సర్వీస్ రోడ్డుపై నిలిచిన మురుగు నీరు, సర్వీసు రోడ్డుపై వేసిన సుబాబుల కర్రల నిల్వలు

చిలకలూరిపేట, జూన్ 10: చిలకలూరిపేట - గుంటూరు జాతీయ రహదారిపై పట్టణ పరిధిలో పశ్చిమ వైపు సర్వీసు రోడ్డు అధ్వానంగా తయారైంది. మురుగు కాలువల్లో పూడిక పేరుకుపోయి మురుగు నీరు ముందుకు పారటం లేదు. చిన్నపాటి వర్షం కురిసినా శ్మశానం వద్ద నుంచి గణపవరం డొంక రోడ్డు వరకు మోకాళ్ళ లోతున మురుగు నీరు పారుతున్నది. సర్వీసు రోడ్డు పక్కనే ఉండి మురుగు కాలువ పూడికతో నిండి పోయింది. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ పెట్రోల్ బంకు వద్ద మురుగునీరు నిలిచిపోదున్నది. దీంతో చిన్నపాటి వర్షానికే సర్వీసు రోడ్డు పక్కనే ఉన్న ప్రదేశాల్లోకి మురుగు నీరు చేరుతున్నది. శ్మశానం కూడా మురుగు నీటితో నిండి పోతున్నది పెట్రోల్ బంకు వద్ద సర్వీసు రోడ్డుపై సంవత్సరాల తరబడి వాహనాలను శాశ్వత పార్కింగ్ ప్రదేశంగా వాడుకుంటున్నారు. దీంతో ప్రజలు ఆ సర్వీస్ రోడ్డును వాడుకోవటం ఇబ్బందిగా తయారైంది. దీనికి తోడు ఎక్కడికక్కడ ప్రధాన కాలువపై ఆక్రమణలు వెలిశాయి.

ఏఎంజీ సంస్థ మెయిన్ గేటు సమీపంలో సర్వీసు రోడ్డుపై, పక్కనే ఉన్న మురుగు కాలువపై ప్రతి రోజు టన్నుల కొద్ది సుబాబులు కర్రలను నిల్వచేసి లోడింగ్ చేస్తున్నారు. ఈ మొత్తం ప్రాంతం అత్యంత అధ్వానంగా ఉన్నప్పటికీ నేషనల్ హైవేస్ వారు గాని, మునిసిపాలిటీ వారు గాని, పోలీసు శాఖ వారు పట్టించు కోవటం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. తక్షణం ఈ శాఖల వారు స్పందించి లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన సర్వీసు రోడ్డును ప్రజలు వాడుకునేలా ఏర్పాటుచేయాలని కోరుతున్నారు. ఆ మార్గంలో మురుగు నీరు సక్రమంగా దిగువకు పోయేలా తక్షణ చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఘనంగా నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న జిల్లా అధ్యక్షుడు కొమ్మాలపాటి శ్రీధర్, కపలవాయి విజయకుమార్, వేములపల్లి వెంకట నరసయ్య తదితరులు



వినుకొండలో కేకును కట్ చేస్తున్న టీడీపీ నాయకులు, అభిమానులు

నరసరావుపేట టౌన్, జూన్ 10: నరరావుపేట టీడీపీ పల్నాడు జిల్లా కార్యాలయంలో సోమవారం నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ 64వ జన్మదినం సందర్భంగా పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు కార్యాలయంలో కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొమ్మాలపాటి శ్రీధర్ మాట్లాడుతూ నందమూరి బాలకృష్ణ హిందూపురం ఎమ్మెల్యేగానే కాకుండా బసవతారకం కేన్సర్ హాస్పిటల్ చైర్మన్‌గా అనేకమంది రోగులకు ప్రాణదానం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్టా కిరణ్‌కుమార్, సీనియర్ నాయకుడు కపలవాయి విజయ కుమార్, వేములపల్లి నరసయ్య, గొట్టిపాటి జనార్దన్‌బాబు, జిల్లా అధికార ప్రతినిధి రాపర్ల జగ్గారావు, దాసరి ఉదయశ్రీ, టీడీపీ మైనారిటీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ మహమ్మద్ రఫీ, కోట నాగసుధీర్, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, జీపీ కుమార్, క్రాంతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

వినుకొండలో...

వినుకొండ టౌన్, జూన్ 10: ప్రముఖ సినీనటుడు, హిందూపురం టీడీపీ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పుట్టినరోజు వేడుకలను పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. బాలకృష్ణ పుట్టినరోజు కేకును కట్‌చేసి అభిమానులకు పంచిపెట్టారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షులు బోడెపూడి శంకర్, తెలుగురైతు జిల్లా ఉపాధ్యక్షులు గోరింట్ల హనుమంతరావు, జరపాల గోవిందనాయక్, మోటుమర్రి నరసింహారావు, సక్రూ నాయక్, హనుమాన్ నాయక్, అశోక్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బొల్లాపల్లి మండలంలో...

బొల్లాపల్లి, జూన్ 10 : మండలంలోని వెల్లటూరులో తెలుగు యువత, టీడీపీ ఆధ్వర్యంలో నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. భారీ కేక్‌ను ఏర్పాటుచేసి కట్ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, తెలుగు యువత నాయకులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నూజెండ్లలో...

నూజెండ్ల, జూన్ 10: మండల కేంద్రం నూజెండ్లలో సోమవారం నందమూరి బాలకృష్ణ జన్మదిన వేడుకలను టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాసరావు, టీడీపీ లగడపాటి సూరిబాబు, గంగినేని బ్రహ్మానాయుడు, బేతపూడి చిరంజీవి, వెంకటరావు, శశికుమార్, సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు, తెలుగు యువత పాల్గొన్నారు.



నూజెండ్లలో కేక్ కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



వెల్లటూరులో బాలయ్య జన్మదిన కేక్‌ను కట్ చేస్తున్న టీడీపీ నాయకులు



మోదీ చిత్రపటానికి పాలాభిషేకాలు చేస్తున్న బీజేపీ నేత రాఘవులు

పీఎం నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

వినుకొండ, జూన్ 10: ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడోసారి ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వినుకొండ పట్టణంలోని ప్రధాన వీధిలో నరేంద్రమోడీ చిత్రపటానికి పాలాభిషేకాలు చేసి బాణసంచా కాల్చారు. 74కేజీల మిఠాయిలను కార్యకర్తలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పట్టణ బీజేపీ నాయకులు రాఘవులు మాట్లాడుతూ నరేంద్రమోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే అగ్రరాజ్యంగా వెల్లివిరుస్తుందని, ప్రజలు సుఖశాంతులతో ఉన్నారన్నారు. బీజేపీ నేతలు సుధ, గణేష్‌బాబు, గర్రె అనీల్, రామచంద్రరావు, వెంకటసుధాకర్ పాల్గొన్నారు. అలానే ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చి మోదీ మూడోసారి ప్రధానమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగా బీజేపీ కో-కన్వీనర్ ఎంవీ అప్పారావు ఆధ్వర్యంలో పట్టణ ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు మోదీద్వారానే సాకారమవుతాయని, 47మంది బలహీన వర్గాలవారిని కేంద్ర కేబినేట్‌లో చేర్చుకోవడమే దానికి నిదర్శనమన్నారు. జిల్లా యువమోర్చా ప్రధాన కార్యదర్శి కవలకుంట జాన్‌బాబు, ఓబీసీ జిల్లా కార్యదర్శి రాజు, ఏడుకొండలు, పూరేటి పేరయ్య, శ్రీహరిరాజు, పోరంకి తేజ, కంచర్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేశ్‌ను కలసిన తెలుగు యువత నాయకుడు

రొంపిచర్ల, జూన్ 10: మండలంలోని కండ్లకుంట గ్రామానికి చెందిన రాష్ట్ర తెలుగు యువత నాయకులు వడ్లమూడి కిషోర్ సోమవారం మంగళగిరి ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను కలిశారు. ఈ సందర్భంగా నరసరావుపేట రాజకీయ పరిస్థితులపై కొద్దిసేపు చర్చించారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని కిషోర్ పేర్కొన్నారు. ఆయన వెంట పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

మాచర్ల నుంచి బెంగళూరుకు ఆర్టీసీ సర్వీసు

మాచర్ల రూరల్, జూన్ 10: మాచర్ల ఏపీఎస్ ఆర్టీసీ బస్టాండ్ నుంచి బెంగళూరుకు నూతన ఆర్టీసీ సర్వీసును ఏర్పాటు చేసినట్లు మాచర్ల డిపో మేనేజర్ పిచ్చయ్య సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మాచర్ల నియోజకవర్గం నుంచి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, వారి తల్లిదండ్రులు, వ్యాపారులు, విద్యార్థులు అధికసంఖ్యలో బెంగళూరుకు ప్రయాణిస్తుండడాన్ని దృష్టిలో ఉంచుకొని నూతన సర్వీసును ప్రారంభించినట్లు తెలిపారు. మాచర్ల నుంచి బెంగుళూరు కు నేరుగా ప్రయాణించడానికి ప్రయాణికులకు ఈసర్వీసు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని డిపో మేనేజర్ పిచ్చయ్య తెలిపారు.

చంద్రబాబును కలిసిన బ్రహ్మారెడ్డి

మాచర్లటౌన్, జూన్ 10: రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఈనెల 12న ప్రమాణ స్వీకారం చేయబోతున్న టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును సోమవారం మంగళగిరిలోని సీ కన్వెన్షన్‌లో మాచర్ల శాసనసభ్యుడు జూలకంటి బ్రహ్మారెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాచర్ల నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించిన జూలకంటి బ్రహ్మారెడ్డిని చంద్రబాబు అభినందించారు.

జాలాదిలో టీడీపీ విజయోత్సవ ర్యాలీ


జాలాది (యడ్లపాడు), జూన్ 10: కూటమి అభ్యర్థి ప్రత్తిపాటి పుల్లారావు అఖండ మెజారిటీతో గెలుపొందడంతో మండలంలోని జాలాది గ్రామంలో టీడీపీ నాయకులు ఆదివారం రాత్రి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ముందుగా లైబ్రరీ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అక్కడి నుంచి ర్యాలీగా గ్రామంలోని ప్రధాన వీధులు, ఎస్సీ బీసీ కాలనీల్లో బాణసంచా కాలుస్తూ, డీజేలతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం భారీగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, టీడీపీ సీనియర్ నాయకుడు కందిమళ్ళ రఘురామారావు, గ్రామపార్టీ అధ్యక్షుడు పిన్నింటి శ్రీమన్నారాయణ, టీడీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



వేల్పూరులో పికెటింగ్ నిర్వహిస్తున్న రూరల్ సీఐ సుధాకర్‌రావు

వేల్పూరులో కొనసాగుతున్న పికెటింగ్

వేల్పూరు (శావల్యాపురం) జూన్ 10: సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం శావల్యాపురం మండలం, వేల్పూరులో జరుగుతున్న ఘర్షణలను అరికట్టేందుకు పటిష్టమైన పోలీసు పికెటింగ్ ఏర్పాటు చేసినట్లు వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్‌రావు తెలిపారు. వేల్పూరులో పోలీసు బలగాలతో కలసి సోమవారం ఆయన మార్చ్‌ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం రూరల్ సీఐ మాట్లాడుతూ టీడీపీ, వైసీపీ వర్గీయుల మధ్య ఆదివారం సాయంత్రం జరిగిన ఘర్షణలో ఇరువర్గాలకు చెందిన పలువురిపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేలా గ్రామంలోని ప్రధాన కూడళ్ళలో పోలీసు బలగాలను మోహరించామన్నారు. గ్రామంలో కొనసాగుతున్న రాజకీయ అల్లర్లపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, ఇరువర్గాలకు చెందినవారు వివాదాలకు పాల్పడకుండా సంయమనం పాటించాలని, లేనిపోని అల్లర్లుకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు. గ్రామంలో ఏవైనా సమస్యలుంటే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలే తప్ప గొడవలకు పాల్పడకూడదని తెలిపారు. ఎస్ఐలు చల్లా సురేష్, లక్ష్మీనారాయణరెడ్డి, అనిల్‌కుమార్, కానిస్టేబుళ్ళు పాల్గొన్నారు.



డెన్మార్క్‌లో టీడీపీ గెలుపు సంబరాలు

వినుకొండ, జూన్ 10: టీడీపీ కూటమి విజయంపై విదేశాల్లోని తెలుగు వారు సంబరాలు జరుపుకున్నారు. ఉద్యోగరీత్యా తెలుగు రాష్ట్రాలకు చెందినవారు డెన్మార్క్ తెలుగు సంఘం ఆధ్వర్యంలో సోమవారం సంబరాలు జరుపుకున్నారు. డెన్మార్క్ రాజధాని అయిన కోపెన్‌హాగెన్‌లో టీడీపీ జెండాలు పట్టుకుని తమ ఆనందాన్ని పంచుకున్నారు.

జేఈఈ అడ్వాన్స్‌లో హర్షితకు 43వ ర్యాంకు



ప్రతిభ చూపిన కాటా హర్షిత

నాదెండ్ల, జూన్ 10: మండలంలోని గణపవరం గ్రామానికి చెందిన కాటా హర్షిత అనే విద్యార్థిని జేఈఈ అడ్వాన్స్‌డ్ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 43వ ర్యాంకు సాధించింది. గతంలో మెయిన్స్ ఫలితాల్లో కూడా ఆమె 50వ ర్యాంకు సాధించింది. హర్షిత తొలి నుంచి విద్యాభ్యాసంలో ప్రతిభ చూపేది. ఇంటర్ బైపీసీ ఫలితాల్లో కూడా వెయ్యి మార్కులకు గాను ఆమె 973 మార్కులు సాధించింది. ప్రస్తుతం హర్షిత గుంటూరులోని ఒక ప్రైవేట్ కళాశాలలో విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తున్నది. జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించిన హర్షితను తల్లిదండ్రులు కాటా హరిబాబు, విజయలక్ష్మి, తాత సూర్యనారాయణ దంపతులు, గ్రామస్థులు అభినందించారు.

లోకేశ్‌ను అభినందించిన డాక్టర్లు



లోకేశ్‌ను అభినందిస్తున్న టీడీపీ డాక్టర్స్ సెల్ నేత డాక్టర్ ముప్పాళ్ళ హనుమంతరావు తదితరులు

చిలకలూరిపేట, జూన్ 10 : ఏపీ స్టేట్ డాక్టర్స్ సెల్ తరుపున సోమవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో నారా లోకేశ్‌ను కలసి ఆ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ముప్పాళ్ళ హనుమంతరావు, డాక్టర్ బాలరామకృష్ణ తేజస్వి తదితరులు అభినందించారు. లోకేశ్‌కు శాలువా కప్పి బొకే ఇచ్చి సత్కరించారు. టీడీపీ అనూహ్య విజయం సాధించినందుకు ఎంతో ఆనందంగా ఉన్నదని పేర్కొన్నారు.

ఆర్టీసీలో సిబ్బందికి వేధింపులు

చిలకలూరిపేట, జూన్ 10: చిలకలూరిపేట ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ కింది స్థాయి ర్యాంకులో ఉన్న ఒక మహిళా అధికారిణి డిపో సిబ్బందిని వివిధరకాలుగా ఇబ్బంది పెడుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయి. సిబ్బందికి ఆఫ్‌లు ఇవ్వటం, డబుల్ డ్యూటీలు కేటాయించటం, మరికొన్ని ఇతర విషయాల్లో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నట్టు తెలియవచ్చింది. తనకు అనుకూలంగా ఉండేవారికి పెద్ద పీట వేస్తూ వివక్ష చూపిస్తున్నారు. డిపోలో పనిచేసే స్వీపర్లను ఇంటిలో సొంత పనులకు వాడుకుంటున్నట్టుగా ఆరోపణలు ఉన్నాయి. సకాలంలో విధులకు హాజరు కాని ఆ అధికారిణి ఒక రాజకీయ పార్టీకి చెందిన వారికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఉద్యోగ సంఘ నాయకులు ఆరోపిస్తున్నారు. అత్యవసర పరిస్థితులు తలెత్తినప్పుడు సమాచారం అందుకొని పరిస్థితిని చక్కదిద్దాల్సిన ఆ అధికారిణి కనీసం ఫోన్‌లకు కూడా అందుబాటులోకి రావటం లేదని సిబ్బంది వాపోతున్నారు. ఉన్నతాధికారులకు అధికారిణి మీద ఫిర్యాదులు ఉన్నా మిన్నకున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఉన్నతాధికారులు తక్షణం ఇక్కడ పరిస్థితిని సమీక్షించి జోక్యం చేసుకొని పరిస్థితిని చక్కదిద్దాలని కోరుతున్నారు.

అనుమానాస్పద స్థితిలో కోర్టు ఉద్యోగి మృతి

చిలకలూరిపేట, జూన్ 10: పట్టణంలోని పండరీపురం 7వ లైన్‌లో నివాసం ఉంటున్న స్థానిక కోర్టు ఉద్యోగి సోమవారం అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉన్నట్టు చిలకలూరిపేట అర్బన్ పోలీసులు గుర్తించారు. అతడిని దొప్పలపూడి చిరంజీవి దీనబంధు(43)గా గుర్తించారు. స్థానిక కోర్టులో అతను ఎగ్జామినర్‌గా విధులు నిర్వహిస్తుంటాడని సమాచారం. వివాహమైన అతడు భార్యకు విడాకులు ఇచ్చి ఒంటరిగా నివాసం ఉంటున్నట్టు తెలిసింది. ఈ నెల 7వ తేదీన ఇంటి యజమానికి అద్దె కూడా చెల్లించినట్టు సమాచారం. ఆ ఇంటి నుంచి దుర్వాసన వస్తుండటంతో చుట్టుపక్కల వారు పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి పరిశీలించగా అతడు ఇంటిలో చనిపోయి ఉన్నట్టు గుర్తించారు. అతడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిలకలూరిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అర్బన్ ఎస్ఐ జీ పుల్లారావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్ అడ్మిషన్లు

యడ్లపాడు, జూన్ 10: యడ్లపాడు జిల్లా పరిషత్ హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమైనట్లు హెచ్‌ఎం విజయభారతి తెలిపారు. సోమవారం ఆమె మాట్లాడుతూ గత ఏడాది నుం చి పాఠశాలలో బాలికలకోసం ప్లస్ టూ విద్య ను ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తొలి ఏడాది ఎంపీసీ గ్రూపులో 22మంది, బైపీసీలో 12మంది ప్రవేశాలు పొందారన్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని, ఇంటర్ మొదటి సంవత్సరంలో ఇప్పటివరకు ఎంపీసీలో 18మంది, బైపీసీలో ఐదుగురు ప్రవేశాలు పొందారన్నారు. అంతేగాకుండా ద్వితీయ సంవత్సరంలో కొత్తగా మరో ముగ్గురు బాలికలు చేరారన్నారు. అర్హత కలిగిన అత్యుత్తమ అధ్యాపకులతో బోధన, ప్రభుత్వం అందించే విద్యా సదుపాయాలు లభిస్తాయన్నారు. ఈ ఏడాది పదోతరగతి పరీక్షలు రాసి ఉత్తీర్ణత సాధించిన బాలికలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థికి అడ్మిషన్ లెటర్‌ను అందించారు. పూర్తి వివరాలకు అడ్మిషన్ ఇన్‌చార్జి అధ్యాపకులు డి.సుధీర్ 9989203686ను సంప్రదించాలన్నారు.



సమావేశంలో పాల్గొన్న యూటీఎఫ్ నాయకులు

సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

● యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్

నరసరావుపేట టౌన్, జూన్ 10: విద్యారంగంలో సమస్యల పరిష్కారం కోసం నూతన ప్రభుత్వం సత్వరమే చర్యలు చేపట్టాలని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పీ ప్రేమ్‌కుమార్ అన్నారు. సోమవారం యూటీఎఫ్ జిల్లా కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ తక్షణమే 117 జీవో రద్దు చేయాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి జీ విజయసారధి మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేయాలని, 1998, 2008 ఉపాధ్యాయులను క్రమబద్ధీకరించాలని కోరారు. 25వేల ఖాళీలో మెగా డీఎస్సీ ప్రకటించాలని, నూతన ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించాలని, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలన్నారు. సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కే శ్రీనివాసరెడ్డి, సహాధ్యక్షుడు ఏ భాగేశ్వరిదేవి, కోశాధికారి జె వాల్యానాయక్, కే తిరపతిస్వామి, వీ నాగేశ్వరరావు, ఎస్‌కే అయేషా సుల్తానా, ఎస్‌కే ఖాశీంపీరా, అరుణకుమారి, తదితరులు పాల్గొన్నారు.

రైలు నుంచి జారిపడి ఉపాధ్యాయుడి మృతి

సత్తెనపల్లిరూరల్ జూన్10: రైల్లో నుంచి జారిపడి ఉపాధ్యాయుడు మృతి చెందిన సంఘటన మండలంలోని గుడిపూడి రైల్వేస్టేషన్ సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగింది. ఈ ఘటనపై సోమ వారం నడికూడి రైల్వే ఎస్ఐ శ్రీనివాస్‌నాయక్ మాట్లాడుతూ.. సత్తెనపల్లి పట్టణానికి చెందిన షేక్ ఆదం షఫీఉల్లా (49) అనే వ్యక్తి రైల్లో సత్తెనపల్లి వస్తుండగా గుడిపూడి రైల్వేష్టేషన్ మార్గంలోకి రాగానే రైలు బోగి గేటు వద్ద నిలబడి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నామని ఎస్ఐ తెలిపారు.

గాలివానకు నేలకొరిగిన భారీ వృక్షం

● మాచర్లలో ట్రాఫిక్‌కు అంతరాయం

మాచర్లటౌన్, జూన్ 10: మాచర్ల పట్టణంలోని నాగార్జున కళామందిరం సెంటర్లో ప్రధాన రహదారిపై సోమవారం మధ్యాహ్నం ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ఓ భారీవృక్షం రోడ్డుకు అడ్డంగా పడిపోయింది. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. అయితే చెట్టువేర్లు పైకి రావడంతో పురపాలక సంఘం పైపు లైను ధ్వంసమైంది. దీంతో నీరు వృథాగా పోతూ ఉంది. చెట్టు కింద నిలిపివుంచిన ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. విషయం తెలుసుకున్న పురపాలకసంఘ అధికారులు, సిబ్బంది తక్షణమే స్పందించి రోడ్డుపై నుంచి చెట్టును తొలగించే పనులు చేపట్టారు. దీంతో ఆ మార్గంలో వెళ్లే వాహనాలకు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. పోలీసులు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించి మరో మార్గంలో వెళ్లేలా చర్యలు చేపట్టారు.